**విలేకరులు కావలెను**
**నవ భారత్** జాతీయ తెలుగు దినపత్రిక గత 14 సం॥లుగా పాఠకుల ఆదరాభిమానాలు పొందుతూ అంచెలంచెలుగా ఎదిగి దినదినాభివృద్ధి చెందుతూ 15వ సం॥లో అడుగు పెట్టి, ప్రతిరోజూ కొన్ని లక్షల మంది వీక్షిస్తున్న **నవ భారత్** జాతీయ తెలుగు దినపత్రికలో తెలంగాణ వ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లో జిల్లా రిపోర్టర్లుగా పనిచేయుటకు అనుభవజ్ఞులైన విలేకరులు కావలెను.
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
కొత్త వారికి కూడా అవకాశం కల్పించబడును.
ఆసక్తి కలవారు సంప్రదించగలరు
జి. వెంకటేశ్వర్లు సెల్: 9849 128 915
నవ భారత్ కో-ఆర్డినేటర్


# నవభారత్
జాతీయ తెలుగు దినపత్రిక

Click Here
E - PAPER

మంగళవారం 26 - 08 - 2025 | హైదరాబాద్ | అల్లంనేని శేషగిరిరావు | సంపుటి: 19 | సంచిక: 301 | పేజీలు : 12 | వెల : 2/-




# భూదాన్ భూములు అన్యాక్రాంతం...

## - సీఎం సీరియస్

యాచారంలో భూదాన్ భూముల అన్యాక్రాంతంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. 250 ఎకరాల భూదాన్ భూముల ఆక్రమణ, ఔషధ పరిశ్రమ భూసేకరణ కింద.. పరిహారం పొందిన ఆరోపణలపై వెంటనే దర్యాప్తు చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

యాచారం మండలంలోని తాటిపర్తి పరిధిలో 104 సర్వే నెంబర్‌లో దాదాపు 250 ఎకరాల భూమిని కొందరు దాతలు 1955లో భూదాన్ యజ్ఞ బోర్డుకు అందజేశారు. 1997లో రాష్ట్ర ప్రభుత్వం.. 2006లో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆ భూమిని భూదాన్‌గా గుర్తించి.. అందుకు సంబంధించిన సర్క్యూలర్లు జారీ చేశారు. ఈ మేరకు 2013లో యాచారం తహాసీల్దారుకు భూదాన్ యజ్ఞ బోర్డు లేఖ సైతం రాసింది. అయితే సదరు భూమిని కొనుగోలు చేశామంటూ హైదరాబాద్ పరిసర ప్రాంతాలకు చెందిన పలువురు వ్యక్తులు హక్కులు క్లెయిమ్ చేసుకున్నారు.ఈ నేపథ్యంలో ఔషధ పరిశ్రమ కోసం చేపట్టిన భూసేకరణలో రెవెన్యూ అధికారులు పట్టాలుగా పరిగణించి.. ఎకరాకు రూ. 16 లక్షల చొప్పున రూ. 40 కోట్లు పరిహారం చెల్లించారు.

**హైదరాబాద్ - నవభారత్ ప్రతినిధి**

మరోవైపు ఆ భూములను సాగు చేసుకుంటున్నామని.. పట్టాల కోసం దరఖాస్తు చేసుకుంటే భూదాన్ భూములు ఇవ్వలేదంటూ స్థానికులు ఆరోపించారు. అంతేకాకుండా.. ఔషధ పరిశ్రమ భూసేకరణలో భాగంగా వేరెవరో హక్కులున్నట్లుగా చూపి పరిహారం కాజేశారని వారు ఆరోపించారు. అంటే 250 ఎకరాల భూమి ధర రూ. 400 కోట్ల వరకు ఉండ వచ్చని అంచనా వేస్తున్నారు.యాచారం మండలం తాడిపర్తి పరిధిలో 104 సర్వే నంబరులో 250 ఎకరాల భూమిని కొందరు దాతలు 1955లో భూదాన్ యజ్ఞ బోర్డుకు అందజేశారు. 1997లో ప్రభుత్వం, 2006లో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆ భూమిని భూదాన్‌గా గుర్తించి సర్క్యులర్లు జారీ చేశారు. ఈమేరకు 2013లో భూదాన్ యజ్ఞబోర్డు యాచారం తహసీల్దారుకు లేఖ కూడా రాసింది. అయితే.. ఈ భూమిని కొనుగోలు చేశామంటూ హైదరాబాద్ పరిసర ప్రాంతాలకు చెందిన కొందరు హక్కులు క్లెయిమ్ చేశారు. దీంతో ఔషధ పరిశ్రమ కోసం చేపట్టిన భూసేకరణలో రెవెన్యూ అధికారులు పట్టా భూమిగా పరిగణించి.. ఎకరాకు రూ.16 లక్షల చొప్పున రూ.40 కోట్ల పరిహారం చెల్లించారు. మరోవైపు, ఆ భూములను సాగు చేసుకుంటున్నామని... పట్టాలకు దరఖాస్తు చేసుకుంటే భూదాన్ భూములంటూ ఇవ్వలేదని స్థానికులు పేర్కొంటున్నారు. ఔషధ పరిశ్రమ భూసేకరణలో వేరెవరో హక్కులున్నట్లు చూపి పరిహారం కాజేశారని వారు ఆరోపిస్తున్నారు. 250 ఎకరాల భూమి ధర రూ.400 కోట్ల వరకు ఉండొచ్చన్న అంచనాలున్నాయి. ఇంకోవైపు.. కందుకూరు మండలంలో రూ. కోట్లు విలువైన భూదాన్ భూములు కబ్జాకు గురైన వ్యవహారం వెలుగు చూసిన సంగతి తెలిసిందే.భూదాన్ భూముల వల్ల భారీగా ప్రభుత్వానికి నష్టం జరిగిందంటూ మీడియాలో కథనాలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో దీనిపై సమగ్ర నివేదిక అందించాలంటూ రెవెన్యూ శాఖ కారదర్శిని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.



# ఓయూలో సీఎం రేవంత్ రెడ్డి ఉగ్రరూపం

### 15 రోజుల్లో కోదండరామ్‌కు

# మళ్లీ ఎమ్మెల్సీ..

2


# దొంగ ఓట్లతో గెలిచినా బండి సంజయ్..



**హైదరాబాద్ - నవభారత్ ప్రతినిధి**

టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, బీజేపీ మరియు బీఆర్ఎస్ పార్టీలపై విమర్శలు గుప్పించారు. కరీంనగర్ జిల్లాలో జనహిత యాత్రలో మాట్లాడుతూ, బీజేపీ గెలుపులు న్యాయబద్ధమైనవిగా కనిపించడం లేదని ఆయన వ్యాఖ్యానించారు. బండి సంజయ్ విజయంపై ఆరోపణలు.. "కరీంనగర్‌లో బండి సంజయ్ గెలుపు పూర్తిగా దొంగ ఓట్ల వల్లే సాధ్యమైంది. తెలంగాణలోని ఇతర ఎనిమిది బీజేపీ ఎంపీల గెలుపు కూడా ఇదే తరహాలో జరిగిందేమో అన్న అనుమానం ఉంది" అని 2లో

# రాజ్యాంగ సవరణ ప్రధానికి కూడా వర్తిస్తుంది..



**న్యూఢిల్లీ - నవభారత్ ప్రతినిధి**

ముఖ్యమంత్రి, మంత్రులు.. ఇలా ఎవరైనా, ఏదైనా కేసులో అరెస్టయి 30 రోజులు జైలులో ఉండాల్సి వస్తే వారి పదవులకు రాజీనామా చేసేలా, అలా చేయకపోతే.. చట్టమే వారిని తప్పించేలా 130వ రాజ్యాంగ సవరణను కేంద్రం తీసుకొస్తున్న విషయం తెలిసిందే. ఇందుకు సంబంధిత మూడు బిల్లులను కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇటీవలే పార్లమెంటులో ప్రవేశపెట్టారు. విపక్షాల తీవ్ర అభ్యంతరాలతో వాటిని జేపీసీకి పంపారు. ఈ బిల్లును విపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాజకీయ దుమారానికి కారణమైన ఈ 130వ రాజ్యాంగ సవరణ బిల్లుపై కేంద్ర 2లో



### యాదగిరి క్షేత్రం..

# భక్తజన సంద్రం

**హైదరాబాద్ - నవభారత్ ప్రతినిధి**

యాదగిరిగుట్ట, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దివ్యక్షేత్రం భక్తజనసంద్రమైంది. స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులతో ఆదివారం ఆలయ తిరువీధులు కిక్కిరిశాయి. 52 వేల మంది భక్తులు నృసింహుడిని దర్శించుకోగా, ప్రత్యేక, ధర్మదర్శనం క్యూలైన్లలో ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులతో రద్దీ కొనసాగింది. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా రూ. 55.16లక్షల ఆదాయం సమకూరినట్లు ఈవో ఎస్. వెంకట్రావు తెలిపారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామివారి కల్యాణోత్సవం కెనడాలో వైభవంగా జరిగింది. తెలంగాణ అసోసియేషన్ ఆధ్వర్యంలో విండ్‌సర్ నగరంలో స్వామిఅమ్మవార్ల కల్యాణాన్ని యాదగిరిగుట్ట ప్రధానాలయ విశ్రాంత ప్రధానార్చకుడు నల్లంథీఘళ్‌లక్ష్మీనరసింహచార్యులు నిర్వహించారు.

# శ్రీశైలం జలాశయానికి

## వరద ప్రవాహం కొనసాగింపు



**హైదరాబాద్ - నవభారత్ ప్రతినిధి**

శ్రీశైలం జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి వరద ప్రవాహం నిరంతరంగా వస్తోంది. భారీగా నీరు చేరుతుండటంతో అధికారులు నిరంతర నీటి విడుదలను కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టులోకి 4,71,386 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదు కాగా, 5,05,150 క్యూసెక్కుల ఔట్‌ఫ్లో నమోదైంది. అధికారుల నివేదికల ప్రకారం, జలాశయం నుంచి నీరు పలు మార్గాల ద్వారా దిగువకు విడుదల అవుతోంది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా 30,000 క్యూసెక్కులు, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం ద్వారా 35,315 క్యూసెక్కులు, కుడి గట్టు విద్యుత్ కేంద్రం ద్వారా 21,775 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. అదనంగా, స్పిల్‌వే గేట్లను 18 అడుగుల మేర ఎత్తి సుమారు 4,18,060 క్యూసెక్కుల నీటిని దిగువకు పంపిస్తున్నారు. ప్రస్తుతం శ్రీశైలం జలాశయం నీటి మట్టం 881.50 అడుగుల వద్ద ఉంది, ఇది పూర్తి స్థాయి 885 అడుగులకు కేవలం కొన్ని అడుగుల దూరంలో ఉంది. నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలు కాగా, ఇప్పటివరకు 196.11 టీఎంసీలు నీరు నిల్వగా ఉందని అధికారులు తెలిపారు.

# విద్యార్థిపై లాఠీ పడితే..



**హైదరాబాద్ - నవభారత్ ప్రతినిధి**

ఉస్మానియా యూనివర్సిటీకి సీఎం రేవంత్ రెడ్డి విచ్చేస్తున్న నేపథ్యంలో విద్యార్థుల ముందస్తు అరెస్టులను బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు ఖండించారు. ఇది అప్రజాస్వామికమని. పిరికిపంద చర్య అని ఆయన అభివర్ణించారు. అరెస్ట్ చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒక్క విద్యార్థిపై పోలీసులు లాఠీ పడినా తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోదని ప్రభుత్వాన్నిహెచ్చరించారు. అందుకేనా.. విద్య,హోమ్ శాఖలను మీ వద్ద పెట్టుకున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిని హరీష్ రావు సూటిగా ప్రశ్నించారు. ఒక్క విద్యార్థులే కాదు.. యావత్ తెలంగాణ సైతం మీరు ఇచ్చిన మోసపూరిత హామీల గురించి నిలదీస్తుందని 2లో

నవభారత్
మంగళవారం 26 ఆగష్టు 2025

# విద్యార్థిపై లాఠీ పడితే.. తెలంగాణ సమాజం ఊరుకోదు

మొదటిపేజీ తరువాయి

గుర్తు చేశారు. మొత్తం తెలంగాణ సమాజం మీద నిషేధాజ్ఞలు విధిస్తారా? అంటూ సీఎం రేవంత్ రెడ్డిని నిలదీశారు. ఏడో గ్యారంటీగా ప్రజాస్వామ్య పాలన అని చెప్పి, ఎమర్జెన్సీ రోజులను తిరిగి సీఎం రేవంత్ రెడ్డి తీసుకు వచ్చారని విమర్శించారు.
గత ప్రభుత్వ హయాంలో కేసిఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు ఇప్పుడు నియామక పత్రాలు ఇవ్వడం.. అలాగే కేసీఆర్ హయాంలో ఉస్మానియా యూనివర్సిటీలో శంకుస్థాపన చేసిన నిర్మాణాలను ప్రారంభించడం తప్ప గత 22 నెలలుగా నువ్వు చేసింది ఏముందంటూ సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్ రావు నిప్పులు చెరిగారు. జాబ్ క్యాలెండర్‌ను.. జాబ్ లెస్ క్యాలెండర్‌గా చేశారంటూ వ్యంగ్యంగా అన్నారు. మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలని చెప్పి మోసం చేశారని.. నిరుద్యోగ భృతి పేరిట నయవంచన చేశారని.. అలాగే 22 నెలల్లో 10 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వకుండా 60 వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై హరీష్ రావు నిప్పులు చెరిగారు. నీ తప్పుడు ప్రచారంపై కడుపు మండిన విద్యార్థులు, నిరుద్యోగులు ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నావంటూ సీఎం రేవంత్ రెడ్డిపై విరుచుకు పడ్డారు. నెలల తరబడి విద్యార్థులు, నిరుద్యోగులు నోటిఫికేషన్ల కోసం ఎదురు చూస్తుంటే నువ్వు ఢిల్లీకి చక్కర్లు కొడుతూ కాలం వెళ్ల దీస్తున్నావన్నారు. గ్రంథాలయాల్లో పోలీసు లాఠీ చార్జీలు జరిపించిన అరాచక చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. విద్యార్థులు, నిరుద్యోగుల వీపులు పగుల గొట్టిన అమానుష పాలన కాంగ్రెస్ ప్రభుత్వానిదని పేర్కొన్నారు. ఆంక్షలతో, నిషేధాలతో నిరుద్యోగుల హృదయాల్లో రగులుతున్న నిరసన జ్వాలలను చల్లార్చలేరన్నారు.

## రాజ్యాంగ సవరణ ప్రధానికి కూడా వర్తిస్తుంది..

మొదటిపేజీ తరువాయి

హోం మంత్రి అమిత్ షా తాజాగా స్పందించారు. 'ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి.. ఎవరైనా జైలు నుంచే పరిపాలన చేయడం మంచి విషయమేనా..? మన ప్రజాస్వామ్యానికి అది మర్యాదపూర్వకంగా ఉంటుందా..? పీఎం, సీఎం, లేదా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఉన్న ఏ నేత అయినా సరే.. ఏదైనా కేసులో అరెస్టయితే నెల (30) రోజుల్లో బెయిల్ పొందాలి. లేదంటే తమ పదవులకు రాజీనామా చేయాల్సి ఉంటుంది. అలా చేయకపోతే చట్టమే వారిని తప్పించేలా 130వ రాజ్యాంగ సవరణను తీసుకొస్తున్నాం. ఈ నిబంధన ప్రధాన మంత్రికి కూడా వర్తిస్తుంది. ప్రధాని జైలుకు వెళ్తే ఆయన కూడా రాజీనామా చేయాల్సిందే. ప్రధాని పదవికి కూడా ఈ నిబంధన వర్తించేలా స్వయంగా మోదీ (%ూవీ వీశీంఱ%)నే దీన్ని సవరణలో చేర్చారు' అని అమిత్ షా చెప్పుకొచ్చారు. గతంలో ఇందిరాగాంధీ 39వ సవరణను (రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, ప్రధాని, స్పీకర్‌లను భారత న్యాయస్థానాల నుంచి రక్షించడం) ప్రవేశపెట్టిన విషయాన్ని షా గుర్తు చేశారు. ఈ సందర్భంగా విపక్ష పార్టీలపై అమిత్ షా తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ప్రభుత్వం రాజ్యాంగ సవరణను తీసుకొస్తే దానిపై అభ్యంతరాలు వ్యక్తం చేసే హక్కు అందరికీ ఉందని వ్యాఖ్యానించారు. అయితే, అలాంటి బిల్లులను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేందుకు కూడా అవకాశం లేకుండా ఆందోళనలు చేస్తే ఎలా..? అంటూ మండిపడ్డారు. ఈ రాజ్యాంగ సవరణ బిల్లు పార్లమెంట్ లేదా అసెంబ్లీలో ఎవరి మెజారిటీని ప్రభావితం చేయదని అమిత్ షా స్పష్టం చేశారు. ఓ సభ్యుడు జైలుకు వెళ్తే.. పార్టీలోని ఇతర సభ్యులు ప్రభుత్వాన్ని నడుపుతారని వ్యాఖ్యానించారు. బెయిల్ పొందాక మళ్లీ వాళ్లు తమ ప్రయాణాన్ని కొనసాగించొచ్చని చెప్పుకొచ్చారు. దీనికి అభ్యంతరం ఏమిటని..? ప్రశ్నించారు. జైలు నుంచే ప్రభుత్వాలను నడిపే పరిస్థితి మన దేశంలో రాకూడదని ఈ సందర్భంగా అమిత్‌షా వ్యాఖ్యానించారు.

## దొంగ ఓట్లతో గెలిచినా బండి సంజయ్.. బీఆర్ఎస్ మూడు ముక్కలైంది: మహేశ్ కుమార్ గౌడ్

మొదటిపేజీ తరువాయి

మహేశ్ గౌడ్ తెలిపారు. బీసీ సమస్యలను విస్మరించి, బండి సంజయ్ ఢిల్లీ రాజకీయాలకే పరిమితమయ్యారని ఆయన విమర్శించారు. ప్రధాని నరేంద్రమోదీ కూడా ప్రజల మద్దతుతో కాకుండా దొంగ ఓట్ల సహాయంతో అధికారంలోకి వచ్చారని ఆయన ఆరోపించారు. బీఆర్ఎస్‌పై ఘాటు వ్యాఖ్యలు.. బీఆర్ఎస్ పార్టీ పరిస్థితి రోజురోజుకు దారుణంగా మారుతోందని, ఇప్పటికే మూడు ముక్కలైన ఆ పార్టీ త్వరలోనే నాలుగో ముక్కకు దారితీస్తుందని మహేశ్ గౌడ్ అన్నారు. తెలంగాణ రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీ మాత్రమే భవిష్యత్తు కలిగిన శక్తి అని, రాబోయే ఎన్నికల్లో వందకుపైగా సీట్లు గెలిచి అధికారంలోకి రావడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. జనహిత యాత్ర లక్ష్యం.. ప్రజల సమస్యలను తెలుసుకోవడం, వారి భవిష్యత్తుకు భరోసా ఇవ్వడమే జనహిత యాత్ర ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు.

## 15 రోజుల్లో కోదండరామ్‌కు మళ్లీ ఎమ్మెల్సీ.. సీఎం రేవంత్ సంచలన ప్రకటన

హైదరాబాద్ – నవభారత్ ప్రతినిధి

ప్రొఫెసర్ కోదండరామ్‌ను మరో 15 రోజుల్లో మళ్లీ ఎమ్మెల్సీని చేసి శాసన మండలికి పంపిస్తానని సీఎం రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు. తమ ప్రభుత్వం ప్రొఫెసర్ కోదండరామ్‌ను ఎమ్మెల్సీగా చేసిందని గుర్తు చేశారు. కానీ బీఆర్ఎస్ నేతలు.. సుప్రీంకోర్టు వరకు వెళ్లి ఆయన పదవిని తీయించేశారని విమర్శించారు. ప్రొ. కోదండరామ్ ఎమ్మెల్సీ పదవిని ఊడకొట్టేందుకు రూ. కోట్లు ఖర్చు చేశారంటూ బీఆర్ఎస్ నేతలపై నిప్పులు చెరిగారు. అయినా.. ఎందుకు అంత శునకానందం మీకు అంటూ.. బీఆర్ఎస్ పార్టీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకా ఆయన ఏమన్నారంటే.. 1938 సాయుధ రైతాంగ పోరాటానికి ఊపిరిలూదిన గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ అని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన శివరాజ్ పాటిల్, పీవీ నర్సింహారావు ఈ యూనివర్సిటీ విద్యార్థులేనన్నారు. ఉత్తమ పార్లమెంటేరియన్‌గా గుర్తింపు పొందిన జైపాల్ రెడ్డి సైతం ఈ యూనివర్సిటీ విద్యార్థినేనని పేర్కొన్నారు. తెలంగాణ నలుమూలల్లో ఏ సమస్య వచ్చినా మొదట చర్చ జరిగేది యూనివర్సిటీలోనే తెలిపారు. చదువుతోపాటు పోరాటాన్ని సైతం నేర్పించే గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ అని అభివర్ణించారు. రాజకీయ నాయకులు తమ ప్రయోజనాల కోసం చేతులెత్తేసినప్పుడు.. తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లింది ఈ యూనివర్సిటీనే అని వివరించారు.

## ఓయూలో సీఎం రేవంత్ రెడ్డి ఉగ్రరూపం

హైదరాబాద్ – నవభారత్ ప్రతినిధి

తెలంగాణకు ఉస్మానియా యూనివర్సిటీ ప్రత్యామ్నాయ పదమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివర్ణించారు. అలాంటి ఉస్మానియా యూనివర్సిటీకి ఎంతో చరిత్ర ఉందన్నారు. దేశ రాజకీయాలను శాసించిన ఎంతో మంది నేతలు ఈ యూనివర్సిటీ నుంచి వచ్చిన విద్యార్థులేనని ఆయన గుర్తు చేశారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు కేంద్ర మాజీ మంత్రి జైపాల్ రెడ్డి, మాజీ సీఎం మర్రి చెన్నారెడ్డి తదితరులంతా ఈ యూనివర్సిటీ విద్యార్థులేనని ఆయన సోదాహరణగా వివరించారు. కొందరు వ్యక్తులు.. ఉస్మానియా యూనివర్సిటీని కాలగర్భంలో కలపాలని చూశారని మండిపడ్డారు. కానీ ఓయూకు పూర్వ వైభవం తీసుకురావాలని తాము నిర్ణయం తీసుకున్నామని వివరించారు. ఆ క్రమంలో 108 ఏళ్ల చరిత్ర కలిగిన వర్సిటీకి దళితుడిని వీసీ చేసి చూపించామన్నారు. దేశానికి యువ నాయకత్వం అవసరమని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమానికి పురిటి గడ్డ ఉస్మానియా వర్సిటీనేనని గుర్తు చేశారు. యూనివర్సిటీలు సమస్యలపై చర్చలకే కాదు..సైద్ధాంతిక అంశాలకు వేదిక సైతం కావాలని ఆయన ఆకాంక్షించారు. సామాజిక, సాంకేతిక అంశాలపై చర్చలు జరపాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. డ్రగ్స్, గంజాయిపై ఆందోళన..రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి వేగంగా విస్తరిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. యువతను డ్రగ్స్, గంజాయి పట్టి పీడిస్తున్నాయని ఆవేదన చెందారు. విద్యా సంస్థల్లో చైతన్యవంతమైన చర్చలు లేక పోవడం వల్లే డ్రగ్స్ సమస్య ఉత్పన్నమవుతుందని చెప్పారు. చిన్న కాలేజీల్లో సైతం విద్యార్థులు గంజాయికి అలవాటుపడుతున్నారని తెలిపారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరిగిన వికలాంగుల సన్నాహక సదస్సులో

### బిజెపి సీనియర్ నాయకురాలు జ్యోతి పండాల్







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవభారత్ ఆగస్టు 25.**
ఆదివారం నాడురాత్రి ఎన్ కన్వెన్షన్ లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరిగిన పెద్దలు,పద్మశ్రీ అవార్డు గ్రహీత శ్రీ మందకృష్ణ మాదిగ వికలాంగుల సన్నాహక సదస్సులో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత శ్రీ మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పథకంతీసుకురావడానికి ఎమ్మార్పీఎస్ ఏ కారణం అని చెప్పడం జరిగింది, అలాగే రేషన్ బియ్యం పంపిణీ నాలుగు కేజీల నుంచి ఆరు కేజీల వరకు పెంచాలని పోరాటం చేసింది కూడా ఎమ్మార్పీఎస్ ఏ అని కూడా వారు సభలో చెప్పడం జరిగింది, అలాగే చిన్నపిల్లల గుండె సమస్యలకి ఉచిత వైద్యం చేయించాలని కూడా ఎమ్మార్పీఎస్ ఏ పోరాటం చేసిందని మరియు ఇప్పుడు వికలాంగుల పెన్షన్ 200 నాటి నుండి 2000 వరకు పెరిగేంత వరకు ఎమ్మార్పీఎస్ పోరాటం చేసింది అని మరియు 2023 లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన పెన్షన్ 4000 నుండి 6000 వరకు పెంచడం జరుగుతుందని అసెంబ్లీ ఎలక్షన్స్ లో ఇచ్చిన హామీని నెరవేర్చుకోవాలని లేనిపక్షంలో రేవంత్ రెడ్డి తన సీఎం పదవికి రాజీనామా చేయాలని సెప్టెంబర్ 9 వ తేదీన మహా గర్జన పేరుతో భారీ బహిరంగ సభ ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మరియు అధ్యక్షులైన మందకృష్ణ మాదిగ వికలాంగులకు పిలుపునివ్వడం జరిగింది. వారు మాట్లాడిన తర్వాత జ్యోతి పండాల్ మందకృష్ణ మాదిగకు సన్మానం చేయడం జరిగింది. ఎమ్మార్పీఎస్ ద్వారా వివిధ అట్టడుగు వర్గాలకు చెందిన ప్రజల కోసం ఎన్నో పోరాటాలు చేస్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులైన పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ కుసన్మానం చేయడానికి అవకాశం ఇచ్చిన ఎమ్మార్పీఎస్ డిస్టిక్ జనరల్ సెక్రెటరీ అబ్రహం మాదిగ మండలఅధ్యక్షులకి, వారి టీమ్ అందరికీ రాయికోటి నరసింహులు కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో వికలాంగులు వృద్ధులు, ఒంటరి మహిళలు ఎంఆర్పిఎస్ టీం తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో రైతులకు యూరియా అందించాలి : సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను



**నవభారత్ హాలియ ఆగస్టు 27**
సకాలంలో రైతులకు యూరియా అందించి పంట పొలాలను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ లు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం నిడమానూరు మండల కేంద్రంలో పార్టీ జిల్లా కమిటీ పిలుపుమేరకు మండల వ్యవసాయ అధికారి కార్యాలయం ముందు మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి సరిపడా యూరియా అందించడంలో వివక్ష చూపిస్తుందని అన్నారు. నాట్లు వేసి నెలరోజులు గడుస్తున్న యూరియా దొరకక రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని వారన్నారు. యూరియా కొరకు రైతులు రోజు చెప్పులు అరిగేలా తిరుగుతున్నారని, అరకొరగా వచ్చే యూరియా కొరకు రోజంతా లైన్లో నిలబడి ఒకటి, రెండు బస్తాలు దొరకడమే గగనం అయిపోయిందని, సొసైటీల ద్వారా వచ్చిన యూరియాను అధికార పార్టీ నాయకులు, సొసైటీ డైరెక్టర్లు కాజేస్తున్నారని సామాన్య రైతులకు కష్టతరంగా మారిందని అన్నారు. యూరియా బ్లాక్ మార్కెట్ దందా నడుస్తుందని ఫర్టిలైజర్ షాపులలో ఇష్ట రాజ్యాంగ అధిక ధరలకు విక్రయిస్తూ, పైగా ఇతర పురుగు మందులు కూడా కొనుగోలు చేయాలని నిబంధనలు పెట్టి రైతులను దోచుకుంటున్నారని వారు అన్నారు. రాష్ట్రానికి కావాల్సినంత యూరియా అందించడంలో బిజెపి ప్రభుత్వం, బిజెపి యేతారా ప్రభుత్వాల రాష్ట్రాల పైన వివక్ష చూపిస్తుందని, కేంద్రం నుంచి కావాల్సినంత యూరియా రాబట్టడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోరాడాలని అన్నారు. ఖరీఫ్ కు ముందు ప్రభుత్వం,అధికారులు కావలసినంత యూరియా అందుబాటులో ఉందని రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదని పేర్కొన్నారని, ఇప్పుడు ఆ స్టాక్ అంతా ఏమైపోయినట్లని వారు ప్రశ్నించారు. దళారులు, వ్యాపారస్తులు అక్రమ నిలువలు చేసి, అధిక ధరలకు విక్రయిస్తున్నారని, అటువంటి వారిపైన తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు మలికంటి చంద్రశేఖర్, నల్లబోతు సోమయ్య, కుంచెం శేఖర్, వింజమూరు శివ, వెంపటి మహేష్, ముత్యాల కేశవులు, పాలోజు సుదర్శన్, తోటపల్లి బాల నారాయణ, కోదండ చరణ్ రాజు, నడ్డి నాగరాజు, బొడ్డు లింగయ్య, కోమండ్ల ఆంజనేయులు, విష్ణు, గణపతి సైదయ్య, కొమ్ము వేణు, కిషన్, నాగిళ్ల రాజయ్య,అన్నేబోయిన లక్ష్మయ్య, కంచర్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండ జి జి హెచ్‌లో కొత్త లాప్రోస్కోపీ యూనిట్ ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**నవభారత్ నల్లగొండ జిల్లా ఆగస్టు 25**
కోమటి రెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నల్గొండ గొల్లగూడ ప్రభుత్వ ఆసుపత్రి లో ఏర్పాటు చేసిన లాప్రోస్కోపీ యూనిట్ ను , పద్మ విభూషణ్ డా. నాగేశ్వర్ రెడ్డి, డా. జివి రావుతో కలిసి రాష్ట్ర రహదారులు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, అధునాతన వైద్య సదుపాయాలు గ్రామీణ ప్రజలకు అందుబాటులోకి తీసుక రావడమే లక్ష్యమని అందుకు కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రజలకు ఉపయోగపడే ఈ సదుపాయంను కల్పించడం జరిగింది అని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్గొండ జిల్లా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలనే సంకల్పంతో ఈ యూనిట్‌ను ఏర్పాటు చేసాం అని అన్నారు మంత్రి. లాప్రోస్కోపీ సర్జరీలు అత్యాధునిక సాంకేతికతతో,తక్కువ సమయంలో రోగుల కోలుకోవడానికి ఉపయోగపడతాయి..ఇలాంటి సదుపాయాలు గ్రామీణ మరియు అర్బన్ ప్రాంత ప్రజలకు అందుబాటులోకి రావడం ఒక గొప్ప ముందడుగు అని అన్నారు. ప్రజల ఆరోగ్యం కోసం నా వంతు కృషి ఎల్లప్పుడూ కొనసాగుతుంది..ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సదుపాయాలను మరింత విస్తరించేందుకు కృషి చేస్తాను..వైద్య రంగంలో విశిష్ట సేవలందిస్తున్న డా.నాగేశ్వర్ రెడ్డి గారు,డా.జివి రావు తో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొనడం నాకు ఎంతో సంతోషం కలిగించింది అన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,నల్గొండ మరియు పరిసర ప్రాంత ప్రజలు ఈ యూనిట్ ద్వారా లబ్ధిపొందాలని,ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నాను అని అన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు ఫ్యూచర్ స్టార్ టీం సభ్యులు బెంచీలు బహుకరణ







**నవభారత్ నాగార్జునసాగర్ ఆగస్టు 25**
తిరుమలగిరి సాగర్ మండలం, నాయకుని తండా ప్రాథమిక పాఠశాల లో సోమవారం ఫ్యూచర్ స్టార్ టీం లీడర్ మేరావత్ శివ ఆధ్వర్యంలో నాయకుని తండా ఫ్యూచర్ స్టార్ టీం విద్యార్థిని, విద్యార్థులకు బెంచీలు బహుకరించారు. ఈ కార్యక్రమానికి గ్రామ నాయకులు మేరావత్ ముని నాయక్ హాజరై, వారు మాట్లాడుతూ ఫ్యూచర్ స్టార్ టీం మన ఊరుకి మనం ఏదో చేయాలని తపన తో దాతలుగా ముందు వచ్చి స్కూల్ పిల్లలకు సుమారు 50,000 వేల రూపాయలతో 50బెంచీలు బహుకరించినందుకు వారికి అభినందనలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్ లో మరెన్నో చేపట్టాలని టీం ను సూచించారు. అదేవిధంగా ప్రధానోపాధ్యాయులు అంజిబాబు ని ఫ్యూచర్ స్టార్ టీం సభ్యులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. పిల్లలకు మధ్యాహ్నం చికెన్ తో భోజనం వడ్డించినారు. ఫ్యూచర్ స్టార్ టీం సభ్యులు శివ మాట్లాడుతూ సొంత గ్రామంలో తమకి విద్యను అందించిన పాఠశాలకు సేవచేయడం అదృష్టం గా భావిస్తున్నాం అన్నారు ఇంకా ముందు ముందు మరింత సేవ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు బిచ్యాలు నాయక్, నాగేందర్ నాయక్, బిచ్యా నాయక్, శౌరి నాయక్, రంగసాయి, పాండు, ఫ్యూచర్ స్టార్ టీం రమేష్, కృష్ణ, ముని,రాజశేఖర్, ఉపాధ్యాయులు రాజేష్, తావుర్య, మృదుల, ఆయా బుజ్జి,బురిలి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అధికారులతో వివిధ అంశాలపై సమీక్షించిన కలెక్టర్



**నవభారత్ సిద్దిపేట ఆగష్టు 25.**
సోమవారం ఐడిఓసి సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్ర మానికి ముందు జిల్లా అధికా రులతో జిల్లా కలెక్టర్ కే. హేమావతి వివిధ అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వివిధ శాఖల వారిగా ఇచ్చిన లక్ష్యం ప్రకారం ఈ నెల 30 తారీకు వరకు వనమహోత్సవం కార్యక్రమం ద్వారా మొక్కలు నాటి జియో ట్యాగింగ్ పూర్తి చెయ్యాలని ఆదేశించారు. వన మహోత్సవం కార్యక్రమానికి సంబంధించి సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని త్వరగా పూర్తి చేయించాలని జిల్లా అటవీ శాఖ అధికారిని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు ప్రతీ మంగళవారం, శుక్రవారం డ్రైడే కార్యక్రమాల్లో పాల్గొని పల్లెలలో పారిశుధ్య కార్యక్రమాలను పక్కాగా నిర్వహించాలని, ఉదయం 7 గంటలకే క్షేత్రస్థాయిలో ఉండాలన్నారు. పంచాయతీ సిబ్బందితో పాటు గ్రామీణాభివృద్ధి, వైద్య ఆరోగ్య, అంగన్వాడీ తదితర అన్ని శాఖల సిబ్బంది తప్పకుండ డ్రైడే కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. గ్రామైక సంఘాల సమావేశంలో పరిశుభ్రత పై చర్చించి డ్రై డే కార్యక్రమాల్లో స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొనేలా చూడాలని, డయేరియా కేసులు, డెంగ్యూ కేసులు నమోదైతే తెలియజేసి వెంటనే తగు వైద్యసేవలందించాలని, అవుసరమైతే ఫీవర్ సర్వే చెయ్యాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్, డిఆర్‌ఓ నాగరాజమ్మ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## మా అనంతపురం సోక్రటీసు

'అడవిలో ఒక పేరు లేని పూవు అయి రాలిపోతాను' అని శ్రీశ్రీ గారి ఖడ్గసృష్టిలో చదివిన గుర్తు. మంచిరెడ్డి శివరామ్ రెడ్డి అస్తమించిన వార్త విన్నప్పుడు నాకు ఈ కవితావాక్యమే గుర్తుకువచ్చింది. అతడు ప్రముఖ విద్యావేత్త. సామాజిక తత్వవేత్త. ఉద్యమ నిర్మాత. యాభై ఏండ్ల క్రితం ఒకటి రెండు తరాలకు తప్ప అతడు ఎవరికీ తెలియదు. కానీ అనంతపురం జిల్లా గ్రంథాలయానికి తెలుసు. ఆ గ్రంథాలయం ఆవరణలోని వేపచెట్టుకు తెలుసు. శిరీష వృక్షానికి తెలుసు. లలితకళాపరిషత్‌కు తెలుసు. క్లాక్ టవర్‌కు తెలుసు. అనంతపురం భౌతిక వాతావరణం నిండా సూదీదారంలా అల్లుకుపోయినవాడు. చెప్పులు లేని పాదాలతో, మాసిన గడ్డంతో, అడ్డపంచ పైన పొడుగాటి ముతక లాల్చీతో గబగబా నడుస్తూ తారసపడేవాడు. మిత్రుల భుజాలమీద ఆప్యాయంగా చేయి వేసేవాడు. లేదా వారి రెండు చేతులూ దోసిట్లోకి తీసుకుని, సంతోషంతో ఒత్తుతూ వుండేవాడు. సోక్రటీసుబీ సంతలో తాత్విక చర్చలు జరిపినట్లు ఏదో ఒక కాకా హోటల్లో కూర్చుని, మిత్రులతో సంభాషించేవాడు. జిడ్డు కృష్ణమూర్తి, రమణ మహర్షి వంటి వారు చర్చకు వచ్చేవారు. ఉన్నట్లుండీ "వేర్ రిలెటివిటీ స్టాప్స్, దేర్ అద్వైత బిగిన్స్" వంటి మాటలు దొరలి, వాతావరణాన్ని ఉత్తేజపరిచేవి. మిత్రులు ఎవరు ఏ పుస్తకాలు కొత్తగా చదివినారో విచారించేవాడు. కొత్తగా ఏ కవిత్వం, ఏ కథ రాసినారో తెలుసుకుని, వినిపించమని కోరేవాడు. "కాసరమా వికారముల్ రాల్చకు" అంటూ వెర్రి కాదిది, సర్రియలిజం సోదరా.. అని బోధించేవాడు. స్ట్రీమ్ ఆఫ్ కాన్షస్‌నెస్ పలవరించేవాడు. స్నేహితుడు దక్షిణామూర్తిది వెన్నెల క్లినిక్ వుండేది. ఒకరోజు రాత్రి క్లినిక్‌లో కూర్చోబెట్టి పేపరు, పెన్ను చేతికి ఇచ్చి, "బుర్రలోకి వచ్చిన ఆలోచనలన్నీ రాయి!" అన్నాడు. పది నిమిషాల తర్వాత నా ముఖంలోకి ప్రశ్నార్థకంగా చూసినాడు. రాసినది ఎట్లుందోయేమోకానీ, ఏదో థెరపీ ఇచ్చినట్లు నా మనసంతా నిశ్శబ్దం ఆవరించి, ధ్యానానుభూతి కలిగింది. వేయిపడగలులో పసరిక గురించి, మాలపల్లిలో తక్కెళ్ల జగ్గడు గురించి ప్రస్తావించేవాడు. ఆయన సమక్షం తాత్విక సాహిత్య చర్చలతో విద్యున్మయమై ఆవరించేది. అప్పటికి మా మిత్రులమంతా ఆయనకంటే ఒక తరం చిన్నవాళ్లం. ఆయన చెప్పే సంగతులన్నీ చాలా సీరియస్‌గా వినేవాళ్లం. గ్రంథాలయ ఆవరణలో వేపచెట్టు కింద అతడి చుట్టూ చేరినవారిలో కవులు, రచయితలు వుండేవారు. రాయుడు, బద్వేలి రమేష్, కైలాస్, మల్లెల నరసింహమూర్తి, ఎక్కలూరి శ్రీరాములు, చిలుకూరి దేవపుత్ర, బండి నారాయణ స్వామి, రమణ జీవి, ఖాదర్ బాషా, పద్మనాభయ్య, దక్షిణామూర్తి, బోసు, రఘుబాబు వంటి పదీ పదిహేను మంది చేరేవారు. డెబ్భయ్యవ దశకంలో అనంతపురం సాంస్కృతిక వాతావరణం అంతా పద్యమయమే. పండితులు వచనకవిత్వ ప్రక్రియను వెక్కిరిస్తున్న రోజులు. కుందుర్తిబీ వచనకవిత్వాన్ని భుజాలకెత్తుకున్న రోజులు. "కుక్కలు దొంతలు పడగొట్టగలవు గానీ, పేర్చగలవా?" అని పండితోత్తములు మర్మగర్భంగా మాట్లాడుతున్న మాటలు. ఒక దినం పద్యానికీ, వచనానికీ మధ్య యుద్ధానికి అన్నట్లుగా వేదిక కూడా తయారయింది. అంతకు రెండు రోజుల ముందు తన యువ కవుల సైన్యంతో శివరామ్ సారు శిక్షణా శిబిరాన్ని నిర్వహించినాడు %-% "గ్రీకులు ఉపన్యాసాన్ని డైలాగ్ అంటారు. ఆ కళను ఎట్ల సాధింపవలె? గొణుగుతున్నట్లు చదివితే అది కవిత్వమా? చేతిలో పేపరు లేకుండా కవిత్వాన్ని గానం చేయండి. కవిత్వాన్ని భాషించండి," అన్నాడు. ఆ దినం లలితకళాపరిషత్ బయలులో ఇసుక వేస్తే రాలనంత జనం. అష్టావధానాలు, వారికి దండలు, శాలువాలు, సన్మానాలు ముగిసినాయి. ఆ తరువాత యువకవులు చెలరేగిపోయినారు. ప్రేక్షకుల చప్పట్లు, ఈలల మధ్య వచన కవిత్వాన్ని గద్దెనెక్కించినారు. స్వాంతంత్ర్యానంతరం మొలుచుకొచ్చిన కొత్త తరం కవుల సందోహం ఒక మహావృక్షమై, తెలుగు సాహిత్యాన్ని పరిపాలించబోతున్న సంకేతం అది. ఇదంతా చూసి, పెద్దాయన తిరుమల రామచంద్ర (హంపీ నుండి హరప్పాదాక) ముగ్ధులైన ఘడియ కూడా అది.

"మేము చేయవలసిన పని మీరు చేసినారు. ఇది చరిత్ర. అనంతపురం సాంస్కృతిక వాతావరణంలో ఒక పెద్ద కుదుపు" అన్నారు కమ్యూనిస్టు మిత్రులు. ఈ సాహిత్య సందర్భాన్ని మొత్తం భుజానవేసుకుని నడిపించినవాడు శివరామ్ సారు. అతడు అనంతపురంలో మొట్టమొదటి లిటరరీ యాక్టివిస్టు. కొలకలూరి ఇనాక్, శింగమనేని నారాయణ గార్లకంటే ముందు అనంతపురం వాతావరణంలో ఆధునిక సాహిత్యానికి దారులు ఏర్పరిచినవాడు. యువకవుల ప్రతిభను ఛానలైజ్ చేసినవాడు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ వైపు మిత్రులను ఉన్ముఖీకరణ చేసినవాడు. సమాజంలో దుష్టవిలువలను దండించినవాడు. చలం జీవితాన్ని శ్లాఘించినవాడు. ఫాల్స్ ప్రిస్టేజ్‌ను అధిగమించినవాడు. ఉత్తరాంధ్రలో సాయుధపోరాటం జరుగుతున్న రోజులవి. పంచాది నిర్మల గురించి చెప్పేవాడు. సుబ్బారావు పాణిగ్రాహి కట్టిన పాటలను గుండెకు హత్తుకునేవాడు. ఈ సాయుధపోరాటం మా భూమి సినిమాగా రిలీజ్ అయింది. బయట నుండి తన వంతుగా ఏదో ఒకటి చేయకుండా వుండలేకపోయినాడు. "ఎవరో వస్తారని, ఏదో చేస్తారని ఎదురుచూసి మోసపోకుమా..." అని పాటల రికార్డు మోగుతుండగా 'మా భూమి' సినిమా బండి బజారులో వస్తూవుంది. శివరామ్ సారు, బండి ముందు గుంపులో కలిసిపోయి ఆ సినిమా %జ్ఞుఖఎజ్ఞాప్తశ్రీవ్ం% పంచడం మొదలుపెట్టినాడు. "సమాజం మన మైండును కండీషన్ చేస్తుంది. బీ కేర్‌ఫుల్" అని హెచ్చరించేవాడు. "సీ సర్, సీ.. మీ మైండ్ ఏమి ఆలోచిస్తోందో గమనించండి" అనేవాడు. "నేను, నా మైండు.. అంటూ రెండు నేనులు వున్నాయా?" "చూసేవాడు, చూడబడేది రెండూ ఒకటే సర్" అనేవాడు. జిడ్డు కృష్ణమూర్తి, రమణ మహర్షి, అరబిందోలను అనంతపురం సాంస్కృతిక వాతావరణానికి దగ్గర చేసిన వాడు. బయలు తత్వం, అచలయోగం.. అంటూ అధ్యాత్మికానికి జానపదుల గొంతును తొడిగేవాడు. పక్షులు, పువ్వులు, పసిపాపల మధ్య జీవనకళ వెదుక్కునేవాడు. కొబ్బరాకులు వెన్నెలను చెరిగినట్లు.. అన్న కవితాత్మక వాక్యాలతో అతడి వచన రచనలు నిండిపోయేవి. ఒక్కొక్క రచననూ మిత్రులకు చదివి వినిపించి, ఆ తర్వాత వాటిని చించి చెత్తబుట్టలో పడవేసేవాడు. అతడు కవి, రచయిత."రాసిన తరువాత అది మనది కాదు" అనేవాడు. రాసినదాన్ని దేనినీ ఓన్ చేసుకునేవాడు కాడు. ఆయన మిత్రుల మధ్య ఎంత సౌమ్యుడో, సత్యాన్వేషణలో అంత నిర్మోహమాటి. తాను మాట్లాడవలసినది మాట్లాడతాడు. ఎదిరించవలసిన చోట ఎదిరిస్తాడు. సభ అనికూడా లెక్కచేయడు. నిలదీస్తాడు, అరుస్తాడు, కేకలు వేస్తాడు. ఎంత పద్ధతిగా వుండగలడో, అంత అరాచకంగానూ వుండగలడు. ఆయన్ను గురువుగా సంబోధించినవాడు బతికిబట్టకట్టేనా? శివనామ్ సారు గుర్తుకువచ్చినప్పుడల్లా అనంతపురం స్నేహితులుబీ "నో గురు.. నో టీచర్..." అని వార్నింగులు ఇచ్చు కుంటారు. అతడిని అనంతపురం మరువదు. శివరామ్ సారు ఇక లేరు. భారతి పత్రిక ఆగిపోతే, ఆ ఆగిపోయిన పత్రికకు సంస్మరణ సభ జరిపింది ఎవరు? గ్రంథాలయ ఆవరణలో వంద సంవత్సరాల వయసు గల ఆ శిరీష వృక్షాన్ని నరికివేసినప్పుడు దానికి సంతాపసభ జరిపింది ఎవరు? ఆ జీవన నాట్యం ఇప్పుడు లేదు. ఆ జీవనోత్తేజం ఇప్పుడు లేదు. ఆ జీవనకళ ఇప్పుడు లేదు. మా శివరామ్ సారు ఇక లేరు.

-ఎడిటర్

## పదోన్నతులు పోలీస్ లకు మరింత బాధ్యతను పెంచుతాయి

### పదోన్నతులు జీవన శైలిని మార్చే విధంగా ఉత్సాహాన్ని కలిగిస్తాయి. నిజాయితీగా ప్రజలకు సేవలు అందించాలి.పోలీస్ కమీషనర్ బి అనురాధ.

**నవభారత్ సిద్ధిపేట ఆగష్టు 25.**
ఏఎస్ఐ నుండి ఎస్ఐలుగా ప్రమోషన్ పొందిన ఏ అంజయ్య, కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్ ప్రమోషన్ పొందిన జీ. వెంకన్న లను పోలీస్ కమిషనర్ బి.అనురాధ అభినందించారు.
1 ఏ అంజయ్య, ఏఎస్ఐ నుండి ఎస్ఐ ప్రమోషన్, ఎస్బి సిద్దిపేట.
2 జి. వెంకన్న, కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్ ప్రమోషన్, పోలీస్ స్టేషన్ గజ్వేల్.
పదోన్నతులు పొందిన ఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్ ఇరువురు సోమవారం మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ ని కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు, ప్రమోషన్ పొందిన ఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్ లను లను అభినందించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ శాఖలో పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతాయని అన్నారు. పదోన్నతులు పొందిన పోలీస్ సిబ్బంది రెట్టింపు ఉత్సాహంతో ప్రజలకు సేవలు అందించాలని కోరారు. పోలీసు శాఖలో క్రమశిక్షణతో బాధ్యతగా విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించే ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు, గౌరవ మర్యాదలు లభిస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ధరణి కుమార్, పూర్ణచందర్, రాష్ట్ర పోలీసు సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## పొదుపులతో ఆర్థిక స్వాలాంబన సాధించాలి



**నర్సంపేట నవభారత్ ఆగస్టు 25**
పరపతి సంఘ సభ్యులు పొదుపులు సక్రమంగా చెల్లిస్తూ ఆర్థిక స్వాలంబన సాధించాలని ప్రొఫెసర్ కట్టగాని రవీందర్ గౌడ్ అన్నారు.గౌడ పరపతి సంఘం 13 వ వార్షికోత్సవ సమావేశం హన్మకొండ లోని ఎర్రగట్టు గుట్ట ఫంక్షన్ హాల్ లో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా రవీందర్ గౌడ్ మాట్లాడుతూ పరపతి సంఘ సభ్యులు పొదుపులు సక్రమంగా చెల్లించడం వల్ల అవసరం ఉన్న సభ్యులకు సహాయం చేసిన వారమౌతామన్నారు. అనంతరం 13 వ వసంతంలో అడుగు పెడుతున్న తరుణంలో నూతనంగా కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. కమిటీ అధ్యక్షులుగా కొయ్యేడి గుంశావలి, ప్రధాన కార్యదర్శి గడీల వెంకన్న గౌడ్, కోశాధికారిగా చామకూరి రాములు గౌడ్, ఉప కోశాధికారిగా తాళ్లపెల్లి రాకేష్ గౌడ్ లను ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని సంఘం బలోపేతం కోసం పని చేస్తామని ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాళ్లపెల్లి చంద్రమౌళి గౌడ్, మార్క రవి గౌడ్,సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు రాబోయే స్థానిక ఎన్నికల్లో బుద్ది చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు.- రాణా ప్రతాప్ రెడ్డి



**నర్సంపేట నవభారత్ ఆగస్టు 25**
నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ మండల ప్రధాన కార్యదర్శి ఓరుగంటి రాజు ఆధ్వర్యంలో 18 మంది కాంగ్రెస్ మరియు బీఆర్ఎస్ పార్టీ నాయకులు మండల అధ్యక్షులు తడుక వినయ్ అధ్యక్షతన,లిభారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాఎఎ గోగుల రాణా ప్రతాప్ రెడ్డిలి సమక్ష్యంలో బిజెపి పార్టీలో చేరారు%ౌ% ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డిలి మాట్లాడుతూ బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీల మోసపూరిత హామీలపై విసుగు చెంది రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీ మాత్రమే ప్రత్యాయమని గ్రహించి పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారన్నారు.గతంలో ప్రభుత్వంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ, ప్రస్తుతం ఉన్న ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అమలు కానీ హామీలు ఇచ్చి మోసం చేస్తున్నా రెండు పార్టీలకు రాబోయే స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధానకార్యదర్శి ఈర్ల నాగరాజు , ఉపాధ్యక్షులు గుర్రపు నరేష్ ,బత్తిని కుమారస్వామి గౌడ్ ,సింగిరెడ్డి యాదగిరి ,భూక్యా మైభూ ,మండల కార్యదర్శి మర్రి నాగరాజు ,ఓబీసీ మోర్చా మండల నాయకులు ములుక రాజేష్ ,యువ మోర్చా మండల నాయకులు తిమ్మాపురం శివ ,సీనియర్ నాయకులు, మండల నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## గోనెల భాగ్యలక్ష్మి చిత్రపటానికి వేసి నివాళులు అర్పించిన డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్




**నర్సంపేట నవభారత్ ఆగస్టు 25 కృష్ణ**
వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం నల్లబెల్లి మండల కేంద్రంలో బీసీ నాయకులు గోనెల రామకృష్ణ ముదిరాజ్ తల్లి భాగ్యలక్ష్మి దశదిన కర్మ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ భాగ్యలక్ష్మి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నీల సుధాకర్ ముదిరాజ్, దుగ్గొండి మండలం నాయకులు కడారి సురేష్ యాదవ్, నర్సంపేట మండల నాయకులు మారపాక రమేష్ ముదిరాజ్, పిట్టల రామస్వామి, పాండవుల వెంకటేశ్వర్లు, నాగభూషణ చారి తదితరులు పాల్గొన్నారు.

## ఉపేందర్ రెడ్డి భౌతికయానికి పూలమాల వేసి నివాళులర్పించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండన్న



**నవభారత్ హాలియ ఆగస్టు 25**
నల్గొండ జిల్లా,మిర్యాలగూడలోని వారి స్వగృహం నందు నాగార్జునసాగర్ నియోజకవర్గం,తిరుమలగిరి సాగర్ మండలం, కొంపల్లి గ్రామ వాస్తవ్యులు కన్మంత రెడ్డి సుగుణాకర్ రెడ్డి(ఉపేందర్ రెడ్డి) మృతి చెందరు అన్న విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి వారి భౌతికయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న, తదనంతరం వారి కుటుంభ సభ్యులను పరామర్శించారు బుసిరెడ్డి పాండన్న, ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ కుమార్ రెడ్డి, అనుముల మాజీ వైస్ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ ఛైర్మన్ బుర్రి రామిరెడ్డి,చామల సురేందర్ రెడ్డి,కంచర్ల రమణారెడ్డి,కున్ రెడ్డి సంతోష్ రెడ్డి,గడ్డం సజ్జన్,బీరెల్లి శ్రీధర్ రెడ్డి,నిమ్మల శ్రీకాంత్ రెడ్డి, షేక్ అబ్దుల్ కరీం మరియు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం. రాణా ప్రతాప్ రెడ్డి



**నర్సంపేట నవభారత్ ఆగస్టు 25**
దేశ అభివృద్ధి గ్రామాల అభివృద్ధితోనే సాధ్యమని ప్రధాని మోదీలి గ్రామాల అభివృద్ధి కోసం అనేక రకమైన సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని లిబిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డాఎఎ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు.నల్లబెల్లి మండల పార్టీ కార్యాలయంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ ఆధ్వర్యంలో లిగోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో రేలకుంట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ తాజా మాజీ వార్డు మెంబెర్ పోరిక అనిల్ ,భూక్యా ప్రభాకర్ ,వాంకుడోత్ రాజేష్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొజ్జం బిక్షపతి ,ఎల్లబోయిన సంతోష్ బీజేపీ పార్టీలో చేరారు.

## భిన్నత్వంలో ఏకత్వంలో అందరూ కలసి

# పండుగలు నిర్వహించుకోవాలి

**సోషల్ మీడియాలో వచ్చే పుకార్లు నమ్మవద్దు.**
**మతసామరస్యంతో పండుగలు నిర్వహించుకోవాలి.**
**సిద్దిపేట ఏసిపి రవీందర్ రెడ్డి.**

**నవభారత్ సిద్దిపేట ఆగష్టు 25.**
వినాయక చవితి, మిలాద్ ఉన్ నబీ పండుగల సందర్భంగా హిందూ పెద్దలు, ముస్లిం పెద్దలతో సిద్దిపేట ఎన్జీవో భవన్ లో సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి వాసుదేవరావు, విద్యాసాగర్, ఉపేందర్ పీస్ కమిటీ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దిపేట ఏసిపి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ జాతి మతం కులం వర్గం అనే బేధాలు లేకుండా అందరూ కలిసిమెలిసిగా ఉండడం చాలా ముఖ్యమని తెలిపారు. అన్ని మజీదులలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ఎలా పనిచేస్తున్నాయో ప్రతిరోజు మానిటర్ చేసుకోవాలని తెలిపారు. హైదరాబాదులో మిలాద్ ఉన్ నబీ ఏరోజు జరుపుకుంటున్నారో ఆరోజు కూడా సిద్దిపేట పట్టణంలో జరుపుకోవాలని తెలిపారు. ఏదైనా సంఘటన జరిగితే మత పెద్దలు, కుల పెద్దలు ముందుకు వచ్చి సమస్యను పరిష్కరించే విధంగా పలు చర్యలు చేపట్టాలని సూచించారు. ఏదైనా సంఘటన జరిగినప్పుడు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో తెలియపరచాలని సూచించారు. ఈ మధ్యకాలంలో ఏ చిన్న సంఘటన జరిగినా చాలామంది సోషల్ మీడియాల ద్వారా వైరల్ చేయడం జరుగుతుంది. అలాంటి పరిణామాలు సమాజానికి మంచిది కాదని సూచించారు. అన్ని మతాలను కులాలను గౌరవించుకుంటూ సమాజంలో ముందుకు వెళ్లడం చాలా ముఖ్యమని తెలిపారు.



యువతతో తల్లిదండ్రులు పెద్దలు కమ్యూనికేషన్ సత్సంబంధాలు కలిగి ఉండాలని తెలిపారు. యువత ఆలోచన పెంచుకోవాలి ఆవేశాన్ని తుంచాలని తెలిపారు. మైండ్ సెట్ మంచిగా ఉంటే మంచి ఆలోచనలు వస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ అభివృద్ధి సంక్షేమం గురించి పాటుపడాలన్నారు. ఏదైనా సంఘటన జరిగితే వెంటనే పోలీసులకు తెలియపరచాలని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే మంచిని స్వీకరించాలని చెడును త్రంచివేయాలని తెలిపారు. సోషల్ మీడియా యువత భావజాలాలకు అనుకూలంగా తీసుకోవాలని సూచించారు. సోషల్ మీడియాలో మతాలకు కులాలను రెచ్చగొట్టే విధంగా ఇతర మనోభావాలను దెబ్బతీసే విధంగా ఎవరైనా పోస్టులు చేసినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని,అట్లాంటివి కుల పెద్దలైన మీ దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు తెలియపరచాలని సూచించారు. ఏ సమస్య ఉన్న డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు.ఈ సమావేశంలో హిందూ మత పెద్దలు, ముస్లిం మత పెద్దలు, సంబంధిత కార్యవర్గ సభ్యులు యువకులు పెద్దలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నవభారత్
మంగళవారం 26 ఆగష్టు 2025

# ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించాలి

**-విద్యుత్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి.**
**-పండుగలను భక్తి భావంతో నిర్వహించు కోవాలి.**
**-గణేష్ నవరాత్రి ఉత్సవాల వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు.**
**-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**ములుగు జిల్లా ప్రతినిధి/నవభారత్ ఆగస్టు 25:**
గణేష్ నవరాత్రి ఉత్సవాల వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.కోరారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో ఉత్సవ కమిటీ సభ్యులతో, ఏర్పాట్లపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సర అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఈ సంవత్సరం ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని పేర్కొన్నారు. విద్యుత్, మున్సిపల్, పంచాయతీ, పోలీస్ సిబ్బంది సమన్వయంతో ములుగు జిల్లా కేంద్రం తో పాటు ఏటూరు నాగారం లోని ముళ్ళకట్ట, రామన్న గూడెం, మంగపేట మండలాల్లో లో-లెవెల్ లో ఉన్న విద్యుత్ తీగలను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా గణేష్ నిమజ్జనానికి వెళ్లే రూట్లలో విద్యుత్ తీగల విషయంలో ఆ శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. రూట్ క్లియరెన్స్ సమర్పించాలని అన్నారు. వేడుకల కోసం లైటింగ్, శానిటేషన్, బ్లీచింగ్ వంటి పనులను మున్సిపల్, పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో పక్కాగా చేపట్టాలని ఆదేశించారు. నిమజ్జన ప్రాంతాల్లో వైద్యాధికారులు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని అన్నారు. నిమజ్జన ప్రాంతాల్లో షిఫ్ట్ ల వారీగా ఈతగాళ్లను ఏర్పాటు చేయాలన్నారు. లైఫ్ జాకెట్స్ సిద్ధంగా ఉంచాలన్నారు. విద్యుత్, ఇర్రిగేషన్, అగ్నిమాపక, వైద్య శాఖ తదితర శాఖల అధికారులు తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. చెరువుల వద్ద రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున క్రేన్ల సంఖ్యను పెంచి ప్రశాంతంగా నిమజ్జనం జరిగేలా తగు ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. మత్స శాఖ ఆధ్వర్యంలో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ చే ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. నవరాత్రి ఉత్సవాలను భక్తి భావంతో నిర్వహించుకునేలా ఏర్పాట్లను చేసుకోవాలని, పండుగను ప్రశాంతమైన వాతావ రణంలో జరుపుకొని అధికారులకు ఉత్సవ కమిటీ నిర్వాహ కులను కోరారు. ఈ సందర్భంగా ఎస్ పి శబరిష్ మాట్లాడుతూ ఈసారి గణేష్ విగ్రహాల ఏర్పాటు నిర్వాహకులు పోలీస్ వెబ్సైట్లో గణేష్ మండపం పూర్తి వివరాలు నమోదు చేయాలని, తద్వారా వారికి తగిన సేవలు అందుతాయని తెలిపారు. నిమజ్జన ప్రాంతాలైన చెరువుల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని, ప్రత్యేకంగా రాత్రి సమయాల్లో మండపాల నిర్వాహకులు అందుబాటులో ఉండాలని సూచించారు. వాతావరణం కలుషితం కాకుండా ఉండేందుకు మట్టి వినాయకులు ఏర్పాటు చేసేందుకు ప్రోత్సహించాలని, డీజే సౌండ్ సిస్టం అనుమతించకూడదని, మండళ్లు ఏర్పాటు చేసిన చోట్ల, సౌండ్ సిస్టం, నిమజ్జన సమయంలో భక్తి భావనతో కూడిన పాటలను మాత్రమే వేసే విధంగా చూడాలని కోరారు. గత ఉత్సవాలు అనుభవాలు దృష్టిలో ఉంచుకొని ఎటువంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ఉత్సవాలను భక్తి భావంతో నిర్వహించుకునే విధంగా ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసువారితో సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్, డి ఎస్ పి రవీందర్, ఉత్సవ కమిటీ ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ మల్లికార్జున స్వామి ని దర్శించుకున్న రాజ్యసభ సభ్యులు కె లక్ష్మణ్



**నవభారత్ సిద్దిపేట ఆగష్టు 25.**
సోమవారం శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవాలయానికి రాజ్యసభ సభ్యులు కె లక్ష్మణ్ వారి కుటుంబ సభ్యులతో వచ్చి శ్రీ మల్లికార్జున స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేసుకున్నారు. వారికి అర్చకులు వేదమంత్రాలతో స్వాగతం పలికారు. స్వామివారి మొక్కలు తీర్చుకున్నారు. ఆలయ అర్చకులు స్వామివారి ప్రసాదం, శేష వస్త్రాలు, ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వాహణాధికారి అన్నపూర్ణ రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ మల్లికార్జున స్వామి క్షేత్రాని కేంద్ర ప్రభుత్వం ప్రసాద స్కీం నందు చేర్చాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అందుకు స్పందించిన లక్ష్మణ్ సానుకూలంగా స్పందించారు. ఎంపీ నిధుల ద్వారా 1000 గజాల స్థలంలో అతిథి గృహం ఏర్పాటుకు నిధులు ఇస్తానని, దానికి సంబంధించిన ప్లాన్ ఎస్టిమేట్లు తయారుచేసి పంపియమని చెప్పారు.

# దర్తీ అభ జన్ జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్

**-అభివృద్ధికి అధికారులు కృషి చేయాలి.**
**- జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్.**



**ములుగు జిల్లా ప్రతినిధి/నవభారత్ ఆగస్టు 25:**
ధర్తి అభ జన్ జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్( దగ్జా) లబ్ధిని చివరి ఆదివాసి వరకు చేరేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆది కర్మ యోగ అభియాన్ కార్యక్రమం పై జిల్లా అధికారులకు అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వికాసత్ భారత్ కార్యక్రమంలో భాగంగా దేశంలోని గిరిజనులందరినీ అభివృద్ధి చేయాలని సంకల్పించిదనీ, అందులో భాగంగా ఆది కర్మ యోగి కార్యక్రమాల ద్వారా 7 డిపార్ట్మెంట్ల నుండి రాష్ట్ర స్థాయి శిక్షణ పంపించడం జరిగిందని, జిల్లా మాస్టర్ ట్రైనర్స్ తో జిల్లా ఉన్నత అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, అన్ని శాఖల సమన్వయంతో సంపూర్ణమైన ప్రభావంతమైన మార్పుల కోసం ప్రభుత్వ ప్రయత్నాలను ఏక కృత%శీ% చేసి అత్యంత మారుమూల గిరిజన ప్రాంతాలకు కీలక సేవలను విస్తరింప చేయడంలో భాగంగా 17 శాఖల పరమైన మంత్రిత్వ శాఖల సమన్వయంతో 25 సృజనాత్మకతలను ముఖ్యంగా మౌలిక వసతులు ఆరోగ్య, విద్య జీవన ఉపాధి కల్పించడం గురించి అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, ఆర్డిఓ వెంకటేష్, జిల్లా అధికారులు, జిల్లా మాస్టర్ ట్రైనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి విగ్రహాలనే పూజించాలి

**-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**
**-అధికారుల కు మట్టి గణపతుల పంపిణీ చేసిన వరంగల్ జిల్లా కలెక్టర్**



**వరంగల్ జిల్లా ప్రతినిధి నవభారత్ ఆగస్టు 25**
నవ రాత్రి ఉత్సవా ల్లో మట్టి విగ్రహాలనే పూజించాలని వరంగల్ జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ డాక్టర్ సత్య శారద సూచించారు. కలెక్టరేట్ లో సోమవారం మట్టి గణపతి విగ్రహాలను పూజించాల నే పోస్టర్ ను ఆవిష్కరించి, అధికారుల కు, ఉద్యోగులకు మట్టి గణపతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణానికి అనుకూలమైన మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకుని పర్యావరణాన్ని కాపాడుకు నే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. అవగాహన కార్యక్రమం లో భాగంగా బస్ స్టాపులు, జనసంచారం ఎక్కువగా ఉన్న ప్రదేశాల లో వాల్ పోస్టర్లను ప్రదర్శన చేయాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమం లో భాగంగా 8 అంగుళాల మట్టి గణపతుల ను అందించి పర్యావరణం పై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి నిర్వహిస్తున్నదని కలెక్టర్ తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, ఇతర రసాయనిక రంగుల తో రూపొందించిన విగ్రహాల కారణంగా జల వనరులు కలుషితం అయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రజలందరూ మట్టి గణపతులను ప్రతిష్టించి, పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని పిలుపునిచ్చారు. తెలంగా కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యం లో రెండు వేల మట్టి గణపతుల ను అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్లు సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, కాలుష్య నియంత్రణ మండలి ఈ ఈ సునీత, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాసులకు కక్కుర్తి పడ్డాడు.. ఏసీబీకి చిక్కాడు

**నవభారత్ కొత్తగూడెం ఆగష్టు 25**



కాసులకు కక్కుర్తి పడి వ్యవసాయ శాఖ అధికారి ఏసీబీకి చిక్కిన సంఘటన సోమవారం జరిగింది. చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్ విధులు నిర్వహిస్తున్న నరసింహారావు ఓ ఫర్టిలైజర్ షాప్ యజమాని నుంచి రూ.25 వేలు తీసుకుంటూ ఏసీబీకి చిక్కాడు. యూరియా విషయంలో షాపు యజమానికి షోకాజ్ నోటీసు ఇచ్చి దాన్ని వెనక్కి తీసుకునేందుకు అతని వద్ద నుండి రూ.25 వేల రూపాయలను డిమాండ్ చేశాడు. చేసుకున్న ఒప్పందం ప్రకారం బాధితుడు డబ్బు అధికారికి ఇస్తుండగా ఏసీబీ డీఎస్పీ వై.రమేష్ పట్టుకున్నారు. లంచం సంఘటన కొత్తగూడెం జిల్లా కేంద్రంలో చర్చనీయంగా మారింది.

# కేంద్ర పథకాలపై అవగాహన

**సెంట్రల్ బ్యాంక్ అఫ్ ఇండియా**



**నవభారత్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా 25 ఆగస్ట్ 2025**
మూడు నెలల ఆర్థిక సమగ్రత సాంద్రకారణ ప్రచారం లో భాగంగా సెంట్రల్ బ్యాంక్ అఫ్ ఇండియా ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. భారత ప్రభుత్వ ఆర్థిక సేవల విభాగంచేపట్టిన మూడు నెలల ఆర్థిక సమగ్రత్త సాంద్రకరణ ప్రచారలో భాగంగా సెంట్రల్ బ్యాంక్ అఫ్ ఇండియా ప్రాంతీయ కార్యాలయం హైదరాబాద్ ఆధ్వర్యంలో లో అలియాబాద్ లోని ఓ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజన, ప్రధానమంత్రి సురక్షా భీమా యోజన, అటల్ పెన్షన్ యోజన వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. మరి ముఖ్యం గా సైబర్ నేరాల బారిన పడకుండా ఉండటానికి రి- కేవైసి చేయించుకోవడం వల్ల ఉండే ప్రయోజనాలు ఆర్బిఐ ఏజిఎం రెహ్మాన్, సైబరాబాద్ సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ రామిరెడ్డి, ఎల్ డిఎం శివప్రసాద్ వివరించారు. ఈ కార్యక్రంలో సెంట్రల్ బ్యాంక్ అఫ్ ఇండియా కార్పొరేట్ జనరల్ మేనేజర్ యాడ్ శ్రీనివాస్, హైదరాబాద్ జోనల్ హెడ్ దారాసింగ్ నాయక్, రీజినల్ హెడ్ దిలీప్ కుమార్ భరన్వాల్,మునిసిపల్ కమిషనరేట్ ఆఫీస్ మేనేజర్ శ్రీనివాస్, అలియబాద్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ మాధురి, రీజినల్ మార్కెటింగ్ చీఫ్ మేనేజర్ కే ఉమాజానకి మరియు బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా సెల్ఫ్ హెల్ఫ్ గ్రూపులకి రూ : ఐదు కోట్ల ముప్పై ఆరు లక్షల ఇరువై రెండు వేలు (5,36,22,000.00) చెక్కులను మహిళా సంఘాలకు అందజేశారు.

# డాక్టర్ కె ఇంద్రసేనారెడ్డి కి జాతీయ ఉత్తమ గ్రంథాలయాధికారి అవార్డు ప్రధానం

**వరంగల్ జిల్లా ప్రతినిధి నవభారత్ ఆగస్టు 25**



కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ వరంగల్ లో గ్రంథాలయ అధికారి గా సేవలు అందిస్తున్న డాక్టర్ కోమల్ల ఇంద్రసేనారెడ్డి కి జాతీయ ఉత్తమ గ్రంథా లయాధికారి గా అవార్డు కు ఎంపికయ్యారని. ప్రిన్సిపాల్ ప్రో కె అశోక రెడ్డి తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక అవార్డు ను ఆగస్టు 24 న, 2025 మద్రాస్ లైబ్రరీ అసోసియేషన్, చెన్నై అధ్యక్షుడు ప్రొఫెసర్ కె నిత్యానందం చేతుల మీదుగా అన్న శతాబ్ది గ్రంథాలయం, చెన్నై లో ఎస్సార్ రంగనాథన్ 133వ జయంతి సందర్భంగా జరిగిన వేడుక లో తీసుకున్నారని, కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి తెలిపారు. డాక్టర్ ఇంద్రసేన రెడ్డి గత రెండు దశాబ్దాలు గా విద్యా సంస్థల లో ఆధునిక గ్రంథాలయాల అభివృద్ధి, డిజిటల్ లైబ్రరీల స్థాపన, విద్యార్థుల కు నూతన సాంకేతిక పద్ధతు ల ద్వారా విజ్ఞాన సముపార్జనలో నూతన మార్గదర్శకత్వం అందించడం లో కీలక పాత్ర పోషించారు. కిట్స్ లో ఆయన ప్రస్తుత సేవల తో పాటు, దేశవ్యాప్తంగా లైబ్రరీ ప్రొఫెషనల్ నెట్వర్క్ల లోనూ ఆయన చురుకైన భాగస్వామిగా ఉన్నారు. పరిశోధన, అధ్యయనాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ అనేక జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో తన రచనలు సమర్పించిన డాక్టర్ ఇంద్రసేన రెడ్డి, విద్యా రంగానికి ఎనలేని సేవలందించారు. ఈ సందర్భంగా గౌరవనీయ మాజీ రాజ్య సభ ఎంపీ, కిట్స్డబ్ల్యు చైర్మన్, కెప్టెన్ వి లక్ష్మీకాంతా రావు, కిట్స్డబ్ల్యు కోశాధికారి పి నారాయణరెడ్డి, హుస్నాబాద్ నియోజకవర్గ ఫార్మర్ ఎమ్మెల్యే, కిట్స్ అడిషనల్ సెక్రెటరీ, వి సతీష్ కుమార్, డాక్టర్ కె ఇంద్రసేన రెడ్డి నీ అభినందించారు .ఆయనకు ఈ గొప్ప గౌరవం లభించినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళాశాల గ్రంథ పాలకుడు డాక్టర్ కోమల్ల ఇంద్ర సేనా రెడ్డి మాట్లాడుతూ నేను పని చేస్తున్న కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, వరంగల్ (కిట్స్ వరంగల్) యాజమాన్యానికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ 25 ఏళ్ల ప్రయాణం లో సాంప్రదాయ గ్రంథా లయాన్ని డిజిటల్ లైబ్రరీగా మార్చే ప్రయత్నాలు చేశాము. విద్యార్థులు, అధ్యాపకులు,పరిశోధకుల కు ఉపయోగపడే విధంగా సమాచార వనరుల ను సమర్థవంతంగా అందించే విధానాలను అభివృద్ధి చేశాము. ఇవన్నీ ఒంటరిగా సాధ్యం కాదు, ఇది మా బృందం కృషికి, సంస్థ మద్దతుకు ఫలితం. ఈ పురస్కారం నాకు మరింత బాధ్యతను కలుగజేస్తోంది. భవిష్యత్తు లో కూడా విద్యారంగం లో విజ్ఞానం పంచే మార్గాల్లో కొనసాగాలని, గ్రంథాలయాన్ని కేవలం పుస్తకాల గదిగా కాకుండా, ఒక జీవింతమైన విజ్ఞాన కేంద్రంగా తీర్చి దిద్దాలన్న సంకల్పం నాలో కొనసాగుతుంది. ఈ గౌరవాన్ని నాకు అందించిన ప్రతి ఒక్కరికి నా మనఃపూర్వక ధన్యవాదాలు. ఈ సందర్భంగా కళాశాల రిజిస్టర్ ఎం కోమల్ రెడ్డి, డీన్ అకాడమిక్ వేణు మాధవ్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పి రమేష్ రెడ్డి, లైబ్రరీ కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ బి రమాదేవి, గ్రంథాలయ సిబ్బంది, పి ఆర్ ఓ డాక్టర్ డి ప్రభాకరా చారి, అధ్యాపక వర్గం, విద్యార్థులు,సిబ్బంది శుభా కాంక్షలు తెలిపారు.

# గొల్లగూడెంలో మంచినీటి సమస్య పరిష్కరించాలి

**-రాజీవ్ గృహకల్ప మంచినీటి డిస్ట్రిబ్యూషన్ పైపు మరమ్మత్తులు చేయించాలి**
**-సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు**



**నవభారత్ కొత్తగూడెంఆగష్టు 25**
గొల్లగూడెం ఏరియాలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని అలాగే రాజీవ్ గృహకల్ప కు మంచినీళ్లు అందించే వాటర్ ట్యాంకు ద్వారా ఐదు బ్లాకులకు నీళ్లు సప్లై చేసే డిస్ట్రిబ్యూషన్ పైపు మరమ్మత్తులు చేయించాలని సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల అధ్యయనంలో భాగంగా సిపిఎం బృందం గొల్లగూడెం రాజీవ్ గృహకల్పన సందర్శించింది ఈ సందర్భంగా లిక్కి బాలరాజు మాట్లాడుతూ గొల్లగూడెం ప్రాంతంలో మంచినీళ్ల కోసం ప్రజలు గతంలో అనేకసార్లు ఆందోళన చేసిన మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు మంచినీళ్లు అడిగినప్పుడు హడావిడిగా ట్యాంకర్లతో నీళ్లు అరకొరగా సప్లై చేస్తున్నారు తప్ప శాశ్వత మంచినీటి పరిష్కారం చూపట్లేదని ఆయన విమర్శించారు గతంలో వేసిన మిషన్ భగీరథ పైప్ లైన్ నుండి మంచినీళ్లు రావడంలేదని కిన్నెరసాని కూడా వారానికి ఒకసారి రావడం వలన స్థానిక ప్రజలు మంచినీళ్ల కోసం తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు జిల్లా కేంద్రంలోనీ బస్తీలకే మంచినీల సమస్య వస్తే పట్టించుకునే నాధుడే కరువయ్యాడని ఆరోపించారు. కొత్తగూడెం మున్సిపాలిటీలో మంచినీటి సమస్య అనేది దీర్ఘకాలిక సమస్యగా ఉందని ప్రజాప్రతినిధులు మారుతున్నారే తప్ప మంచినీటి సమస్య పరిష్కారం కావట్లేదని ఆరోపించారు. ప్రస్తుతం అమృత పథకంలో భాగంగా మంచినీటి పైపులైన్లు వేస్తున్నారని అవి కూడా మిషన్ భగీరథ పైప్ లైన్లు వేసిన దగ్గర వేస్తున్నారు తప్ప మంచినీటి సౌకర్యం లేని దగ్గర పైపులైన్ వేయడం లేదని ఆరోపించారు. అందుకని మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారంగా బోర్లు వేసి ఇంటింటికి నల్లా కనెక్షన్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

నూట ఇరవై కుటుంబాలు నివాసం ఉంటున్న రాజీవ్ గృహకల్ప లో ఐదు బ్లాకులకు మంచినీళ్లు సప్లై చేసే మోటార్ నుండి వచ్చే డిస్ట్రిబ్యూషన్ పైపు పగిలిపోవడంతో నీరు వృధాగా పోతుందని ఆయన అన్నారు. పైపు లీకేజీ వలన ప్రజలకు సరిపడా నీళ్లు అందడం లేదని అన్నారు అందుకని తక్షణమే పాత డిస్ట్రిబ్యూషన్ పైపు స్థానంలో కొత్త పైపు వేయాలని డిమాండ్ చేశారు. డ్రైనేజీ వ్యవస్థ కూడా అస్తవ్యస్తంగా ఉండి ప్రజలు దుర్వాసనను భరించలేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు స్థానిక సమస్యలను పట్టించుకోకపోతే ప్రజలను సమాయత్వం చేసి పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధమవుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ కమిటీ సభ్యులు ఆలేటి శ్రీను నాయకులు లింగయ్య జలాల్ హరికృష్ణ సరిత కీర్తన సుల్తానా బేగం తదితరులు పాల్గొన్నారు.

# రూప్లా నాయక్, చేతన ఫౌండేషన్ సేవలు అభినందనీయం

**-నిరుపేద విద్యార్థులకు బ్యాగుల పంపిణి చేసిన ఎస్సై రమణారెడ్డి**

**నవభారత్ కొత్తగూడెం ఆగష్టు 25**



నిస్వార్థ సేవే ఏకైక లక్ష్యంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న రూప్లా నాయక్ ను ఆదర్శంగా తీసుకోవాలని ఎస్సై రమణారెడ్డి అన్నారు. రూప్లా నాయక్ ఆధ్వర్యంలో చేతన ఫౌండేషన్ సహకారంతో లక్ష్మీదేవి పల్లి మండలం రేగళ్ల ఎంపీయుపిఎస్ పాఠశాల విద్యార్థులకు స్థానిక ఎస్సై రమణారెడ్డి చేతుల మీదుగా బ్యాగులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎస్సై రమణారెడ్డి మాట్లాడుతు రూప్లా నాయక్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని, పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవడంతోపాటు సేవా భావాన్ని చాటాలన్న లక్ష్యంతో అనేక కార్యక్రమాలు చేస్తున్న రూప్లా నాయక్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో చేతన ఫౌండేషన్ సభ్యులు రషీద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీవన్ కుమార్, గ్రామస్తులు మాధవరావు, కిషన్, వెంకన్న, బిక్కులాల్, శోభ, కవిత, విద్యార్థుల తల్లితండ్రులు, మరియు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం టీబీజీకేఎస్ కార్పొరేట్ ఆఫీసులో వైస్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీను ఆధ్వర్యంలో సమావేశం

**- సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడిన టీబీజీకేఎస్ చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపు కృష్ణ.**

**నవభారత్ కొత్తగూడెం ఆగష్టు 25**

సింగరేణిలో కారుణ్య నియామకాలను ఎత్తివేసే ప్రయత్నం చేస్తున్న గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం ,ఎఐటియుసి మరియు ఐఎన్టీయూసీ సంఘాలు , కార్మికులను మభ్యపెడుతూ మళ్లీ కార్మికులను మభ్యపెడుతూ చేసే ప్రయత్నం చేస్తున్నాము అంటూ కపట నాటకాలు ఆడుతు కార్మికులను కలుస్తున్న ఏఐటీయూసీ మరియు ఐఎన్టీయూసీ నాయకులు.గతంలోనూ కారుణ్యా నియమకాలను ఎత్తివేసే విధంగా చేసింది ఈ సంఘాలే, తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ కార్మికుల అనారోగ్యాలను దృష్టిలో పెట్టుకొని కారుణ్యా నియమాకాలను అమలు చేసిన ఘనత తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీది. సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన కార్యక్రమాలు.తేదీ:2025-ఆగష్టు-28 రోజున బొగ్గు గనులపై నల్ల బ్యాడ్జీలు ధరించి హెచ్ఓడి లకు వినతి పత్రాలు సమర్పించుట తేదీ:2025-ఆగష్టు-29 రోజున అన్ని ఏరియాల జీఎం లకు వినతి పత్రాలు సమర్పించుట .తేదీ:2025-సెప్టెంబర్-02 రోజున సాయంత్రం 3.30 గంటలకు కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందుధర్నాడిమాండ్స్

1)వాస్తవ లాభాలపై 35% వాటాను ప్రకటించాలి

2)కార్మికులకు ఆదాయపుపన్ను ను రద్దు చేయాలి, అలవెన్స్ లపై ఆదాయపన్ను ను యాజమాన్యమే చెల్లించాలి

3)అనారోగ్య సమస్య లతో మెడికల్ బోర్డ్ కి వెళ్లే కార్మికులందరిని అన్ ఫిట్ చేయాలి 24 నెలల సర్వీస్ కాల పరిమితిని 36 నెలలకు పెంచాలి

4)జూలై నెలలో ఫిట్ ఫర్ సేమ్ జాబ్ పంపిన 50 మంది ఉద్యోగులను తిరిగి మెడికల్ బోర్డు కు పిలిచి వారందరిని అన్ ఫిట్(ఇన్వాలిడేషన్)చేయాలి

5)వేలం పాట తో సంబంధం లేకుండా సింగరేణికి నూతన బొగ్గుగనులు కేటాయించాలి

6)సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన 43 వేల కోట్ల రూపాయల బకాయిలు వెంటనే చెల్లించాలి

7)కొత్త ట్రాన్స్ఫర్ పాలసీ ని రద్దు చేయాలి ట్రాన్స్ఫర్ పాలసీ పారదర్శకంగా ఉండేలా చూడాలి

8)మెడికల్,ట్రైనింగ్ పూర్తి చేసుకున్న డిపెండెంట్ లకు వెంటనే నియామక పత్రాలు ఇవ్వాలి




9)35 సంవత్సరాల నుండి 40 ఏళ్లకు వయసు పరిమితిని పెంచిన యాజమాన్యం వారిలో 10th క్లాస్ సర్టిఫికేట్ లేని వారిని విజిలెన్స్ కు పంపడాన్ని నిలిపివేసి వారికి వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలి ఈ సమావేశంలో పాల్గొన్న కార్పొరేట్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీను , కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య , ఇల్లందు వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ జాఫర్ హుస్సేన్ ,పిట్ సెక్రటరీ సూర్యనారాయణ, సెంట్రల్ జాయింట్ సెక్రటరీ వశీకర్ల కిరణ్ కుమార్ , సెంట్రల్ కమిటీ సభ్యులు బోరింగ్ శంకర్ , మాదాసు ఈశ్వర్, గిన్నారపు ఎంటెక్ మహేందర్, ఎల్తి వెంకట్, రవి వర్మ.

# పర్యావరణానికి హాని కలిగించని మట్టి వినాయకులను ప్రతిష్టిద్దాం

-పర్యావరణాన్ని కాపాడదాం..
-వినాయక ప్రతిమను ప్రతిష్టించాలనుకుంటున్నారా అయితే పోలీసుల ముందస్తు అనుమతి తప్పనిసరి..
- శాంతియుత వాతావరణంలో పండగలు జరుపుకోవాలి..
- ఒకరి మత సాంప్రదాయాలను మరొకరు గౌరవించినప్పుడే మత సామరస్యం నెలకొంటుంది.
- జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపిఎస్.

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవభారత్ ఆగష్టు 25**

వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు, ఈద్ మిలాద్ ఉన్ నబీ పండుగలను పురస్కరించుకొని జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా ఆయా మండల కేంద్రాలలో వివిధ మతాలకు చెందిన పెద్దలతో కమ్యూనిటీ లీడర్స్ తో పీస్ కమిటీలు నిర్వహించడం జరిగిందని, ఒకరి మాట సాంప్రదాయాలను మరొకరు గౌరవించి, శాంతియుత వాతావరణంలో పండుగలను జరుపుకోవాలని జిల్లా ప్రజలకు ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ తెలియజేశారు. పర్యావరణానికి హాని కలిగించని, మట్టి వినాయకులను ప్రతిష్టించాలని ఎస్పీ పిలుపునిచ్చారు. వినాయక ప్రతిమను ప్రతిష్టించదలచినవారు సంగారెడ్డి జిల్లా పోలీసులకు ఆన్లైన్ https://policeportal.tspolice.gov.in/index.htm లింక్ ద్వారా సమాచారం అందించాలన్నారు. యస్.హెచ్.ఒ.లు ప్రతి మండపాన్ని ప్రత్యక్షంగా సందర్శించాలని, అక్కడ మండపాల వద్ద భద్రతపరమైన ఏర్పాట్లను పరిశీలించాలన్నారు. వినాయక ప్రతిష్టాపనకై ఏర్పాటు చేసే మండప నిర్మాణం రోడ్లపై చేపట్టకుండా, జనజీవనానికి ఇబ్బంది లేకుండా మండప యజమానులకు సూచించాలని అన్నారు. భద్రత దృష్ట్యా ప్రతి మండపం వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చూడాలని, ఎట్టి పరిస్థితులలోనూ పెద్ద శబ్దాలతో కూడిన లౌడ్ స్పీకర్స్, డి.జె. లకు అనుమతి లేదని, ఎవరైన డి.జె. ఏర్పాటు చేస్తే మండప నిర్వాహకులపై, డి.జె యాజమానులపై చట్ట రిత్యా చర్యలు తీసుకుంటామని నిర్వాహకులకు సూచించాలన్నారు. మండప ఏర్పాట్లకు సంభందించి ప్రతి ఒక్కరూ ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ద్వారా పోలీసు అనుమతి తీసుకునేలా చూడాలని, మండపాల వద్ద మైకులు, స్పీకర్లను తక్కువ సౌండ్ తో, రాత్రి 10 గంటల వరకు మాత్రమే వినియోగించేలా చూడాలని అన్నారు. నిమార్జనం రోజు చెరువుల వద్ద గజ ఈతగాళ్లను అందుబాటులో ఉండే విధంగా సంభందిత శాఖలతో సమన్వయం చేసుకోవాలన్నారు. పాతనేరస్తులను, ముందస్తుగా బైండోవర్ చేయాలని, సమస్యలను సృష్టించే వారి పట్ల అప్రమత్తంగా ఉండి కఠిన చర్యలు తీసుకోవడానికి వెనకాడరాదు అన్నారు. ముఖ్యంగా యువత సోషల్ మీడియా ద్వారా వచ్చే పుకార్లను నమ్మరాదని, ఫార్వార్డ్ మెసేజ్ ల పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. కుల మతాలకు అతీతంగా, శాంతియుత వాతావరణంలో పండగను జరుపుకోవాలని ఎస్పీ జిల్లా ప్రజలకు సూచించారు. వినాయక మండపాలు ఏర్పాటు చేసేవారికి సంగారెడ్డి జిల్లా పోలీసుల సూచనలు.సంగారెడ్డి జిల్లాలో వినాయక మండపాలను ఏర్పాటు చేయదలచిన ప్రతి ఒక్కరు తెలంగాణ పోలీసు https://policeportal.tspolice .gov.in/index.htm అనే లింక్ ద్వారా పోలీసు వారికి ముందస్తు సమాచారం తప్పనిసరిగా ఇవ్వాల్సి ఉంటుంది. ఈ లింకులో సూచించిన వివరాలు పొందుపరిచిన అనంతరం,పోలీస్ శాఖ ఆన్లైన్ ద్వారానే అనుమతి మంజూరు చేయడం జరుగుతుంది. ఆ తరువాతనే వినాయక మండపాలను ఏర్పాటు చేసుకోవాలి. వినాయక మండపం ఏర్పాటు చేయదలచిన ప్రదేశం వివరాలతో పాటు నిమజ్జనం చేసే ప్రదేశం, రోజు, సమయం మరియు దారి వంటి వివరాలను కుడా ఈ లింక్ ద్వారా నమోదు చేయవలిసి ఉంటుంది. బహిరంగ ప్రదేశాలలో వినాయక మండపాలను ఏర్పాటు చేసే మండప యజమానులు రహదారులపై, ప్రజలు తిరిగే రోడ్లపై మరియు కాలిబాటలపైన ప్రతిష్టించరాదు. మరియు ఎట్టి పరిస్థితులలోను జనజీవనానికి అంతరాయం కలిగించరాదు.వినాయక మండపాల వద్ద పూజా కార్యక్రమాలలో పాల్గొనే భక్తుల వాహనాల పార్కింగ్ కొరకు తగినంత దూరంలో, నిర్దేశించిన ప్రదేశాలలో పార్కింగ్ చేసుకొనె విధంగా పార్కింగ్ ఏర్పాట్లు చేసుకోవాలి. వినాయక మండప నిర్వాహకులు విద్యుత్ సరఫరాకై విద్యుత్ శాఖ నుండి ఖచ్చితంగా అనుమతి తీసుకోవాలి మరియు భారీ వర్షాల నేపథ్యంలో మండపాల వద్ద షార్ట్ సర్క్యూట్ జరగకుండా జాగ్రత్తలు తీసుకొని, నాణ్యతతో కూడిన మండప నిర్మాణం



చేపట్టాలన్నారు. మండపాల వద్ద మైకులు, స్పీకర్లను తక్కువ సౌండ్ తో, రాత్రి 10 గంటల వరకు మాత్రమే వినియోగించాలి. ముఖ్యంగా భారీ శబ్దంతో ఉండే లౌడ్ స్పీకర్లు, డి.జె. సౌండ్ సిస్టమ్స్ ఏర్పాట్లకు అనుమతి లేదు. ఎవరైనా లౌడ్ స్పీకర్లు, డి.జె. సౌండ్ సిస్టమ్స్ ఏర్పాటు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులు, ప్రభుత్వ మరియు ప్రైవేటు కార్యాలయాల వద్ద, ప్రార్థనా మందిరాల వద్ద పెద్ద శాబ్దాలతో లౌడ్ స్పీకర్లు ఏర్పాటు చేయరాదు. మరియు ఇతర మతస్తుల మనోభావాలు దెబ్బతీసే విధంగా వాక్యలు చేయడం, పాటలు పెట్టడం వంటివి చేయరాదు.వినాయక మండపాలను జాగ్రత్తగా చూసుకొనుటకు రాత్రి సమయంలో కనీసం ఇద్దరు లేదా ముగ్గురు వాలంటీర్లు ఉండే విధంగా చూసుకోవాలి.వినాయక మండపాల వద్ద టపాకాయలను, మందుగుండు సామాగ్రిని ఉంచరాదు, మండపాల వద్ద కరెంట్ పోయినా, ఇబ్బంది లేకుండా ఎమర్జెన్సీ ల్యాంప్ అందుబాటులో ఉంచుకోవాలి. మండపాల వద్ద వీడియో రికార్డింగ్ కోసం సి.సి.టివి కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలి. వినాయక మండపాల వద్ద లక్కీ లాటరీ లేదా బలవంతపు చందాలు చేయకూడదు.వినాయక మంటపం దగ్గర మత్తు పదార్థములు సేవించడం, జూదం ఆడటం, ఇతర అసాంఘిక కార్యక్రమాలు చేయకూడదు. అలా ఎవరైనా చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.వినాయక మంటపం వద్ద ఇసుక బస్తాలను, నీటి డ్రమ్ములు వంటి అగ్ని నిరోధకాలను అందుబాటులో ఉంచుకోవాలి. రాత్రి సమయంలో తనిఖీ చేయడానికి వచ్చే పోలీస్ అధికారికి మంటప వలంటీర్లు సహకరించాలి.మట్టి వినాయక విగ్రహాలను పెట్టడానికి ప్రాధాన్యత ఇవ్వాలి. మితిమీరిన విగ్రహ పరిమాణల వల్ల ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది కావున విగ్రహ పరిమాణాలలో పరిమితులు పాంటించాలి. అత్యవసర సమయంలో, ఏదైనా సమాచారం ఉన్నా డయల్ 100 కు గాని, సంబంధిత పోలీస్ స్టేషన్లకు సమాచారం ఇవ్వాలి.

# బాధితుల పిర్యాదులపై తక్షణ చర్యలు

**: జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

**నవభారత్ నల్లగొండ జిల్లా ఆగష్టు 25**



ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే పోలీస్ గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ శరత్ చంద్ర%శ్రీ% పవర్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 48 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని ఎస్పి శరత్ చంద్ర పవర్ తెలిపారు.ఎస్పీ ఆఫీస్ కి, లేదా పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదు దారులు మధ్యవర్తులని తీసుకురావద్దని బాధితులు మాత్రమే వచ్చి ప్రత్యక్షంగా కలిసి ఫిర్యాదుకు సంబంధించిన విషయాలు తెలపాలని ఎస్పి తెలిపారు.

# రైతులకు న్యాయం చేయండి ఆర్ఐ కి వినతి పత్రం అందజేత

**- బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ మహా ధర్నా.**

**- ముఖ్య అతిథిగా జిల్లా బిజెపి అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజిరెడ్డి.**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవభారత్ ఆగష్టు 25**

బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టి ఎమ్మార్వో ఆఫీసులో ఆర్ ఐ కి వినతి పత్రం అందజేయడం జరిగింది బిజెపి మండల అధ్యక్షులు కొత్త కాపు జగన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది జిన్నారం గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 1 జంగంపేట్ 376 కి సంబంధించిన గ్రామస్తులు మాకు న్యాయం చేయాలంటూ గత ప్రభుత్వ హయంలో 180 ఎకరాలు తీసుకున్న విషయం అందరికీ తెలిసిందే మా భూములు మాకు ఇస్తారా లేదా 600 గజాల హెచ్ఎండి లేఔట్ చేసి ఇస్తారా అని తెలపడం జరిగింది. నాలుగు సంవత్సరాలు గడిచిన ఫలితం శూన్యమైందని వారి ఆవేదన తెలిపారు ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో నర్సింగ్ రావు దేశ్ పాండే జిన్నారం మండల అధ్యక్షులు జగన్ రెడ్డి ప్రతాప్ రెడ్డి రాజిరెడ్డి సుధాకర్ వీరేష్ అశోక్ యాదయ్య సీతరాజు యాదగిరి దుర్గేష్ మల్లేష్ ప్రవీణ్ బాధిత రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి

**-వరంగల్ జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ డాక్టర్ సత్య శారద**



**వరంగల్ జిల్లా ప్రతినిధి నవభారత్ ఆగష్టు 25**

ప్రజా ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరం లో నిర్వహించిన ప్రజావాణి లో జిల్లా లోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు సమర్పించిన వినతులను కలెక్టర్ స్వయంగా స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా శాఖల అధికారులకు అంద జేశారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి 151 ఫిర్యాదులు రాగా, అధికంగా రెవెన్యూ సమస్యలు 58, జిడబ్ల్యూ ఎంసీ 30, గృహ నిర్మాణ శాఖ 12, సహకార శాఖ 07, పౌర సరఫరాల శాఖ 05, ఇతర శాఖలకు సంబంధించిన 39 ఫిర్యాదులు వచ్చాయి.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అర్జీల కు ప్రాధాన్యత నిస్తూ ఫిర్యాదుల ను వెంటవెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల ను సంబంధిత అధికారులు పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు మానవీయ కోణం లో పరిశీలన జరుపుతూ, సమస్యల ను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను సూచించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఫిర్యాదు దారుల కు సమాచారం తెలియజేయాలని సూచించారు.ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్లు సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఎఓ అనురాధ, డిబిసిడిఓ పుష్పలత, ఆర్డీవో లు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, వివిధ శాఖ ల జిల్లా అధికారులు, తాశీల్దార్లు, సెక్షన్ సూపరింటెండే%శీ%ట్లు తదితరులు పాల్గొన్నారు.యూరియా కొరతపై దృష్టి పెట్టి రైతులందరికీ ఎటువంటి ఇబ్బంది లేకుండా యూరియా అందజేయాలి

# ఏసిబి వలలో వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్.

**నవభారత్ పాల్వంచ ఆగస్ట్ 25.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం విద్యానగర్ వ్యవసాయ శాఖ కార్యాలయంలో సోమవారం వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నర్సింహారావు ఓ ఫర్టిలైజర్ షాప్ యజమాని నుండీ రూ 25 వేలు తీసుకుంటూ ఏసీబీ కి పట్టుబడ్డాడు. యూరియా అమ్మకాల కోసం షో కాజ్ నోటీసు ఇచ్చి దాన్ని ఉపాసంహరించుకునేందుకు రూ 25 వేలు లంచం డిమాండ్ చేసి ఆ డబ్బును తన కార్యాలయం విద్యానగర్ లో తీసుకుంటు ఉండగా ఏసీబీ డి ఎస్పీ వై. రమేష్ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.



# తెలంగాణ రైతులకు సరిపడా యూరియా పంపిణీ చేయాలి

**-రాష్ట్రంలో యూరియా కొరతను తగ్గించాలి**

**-చెప్పులను లైన్లో పెట్టే విదంగా చేసి రైతులను ఇబ్బందులు పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ పాలకులకు బుద్ధి చెప్పాలి**

**- కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి డిమాండ్**




**నవభారత్ కొత్తగూడెం ఆగష్టు 25**

రైతులకు సరిపడా యూరియా పంపిణీ చేయాలని, తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరతను తగ్గించాలని కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఆదేశాల మేరకు మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు సూచనలతో సోమవారం కొత్తగూడెం రైతు వేదిక ఎదుట బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బైఠాయించి నిరసన తెలిపారు. మండల వ్యవసాయ శాఖ అధికారి కరుణామయి, ఏఈఓ అనూషలకు వినతి పత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ రైతులకు యూరియా పంపిణీ చేయలేని చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులు బుద్ధి చెప్పాలన్నారు. వ్యవసాయ సీజన్లో యూరియా పంపిణీ చేయకుండా రైతులను ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. చెప్పులను లైన్లో పెట్టి రైతులు రాత్రింబవళ్లు సొసైటీ కేంద్రాల ఎదుట పడికాపులు కాస్తున్నారని మండిపడ్డారు. రైతులకు యూరియా సరఫరా చేయకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ.. కాలం వెళ్ళదీస్తున్నారని మండిపడ్డారు. వెంటనే రైతులకు సరిపడా యూరియా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్, కౌన్సిలర్లు ప్రసాద్, తొగర్ రాజశేఖర్,రామిళ్ల మధు,సూరిబాబు, మొయినుద్దీన్ , అన్వర్,గోబ్రియా, సాంగు, పూర్ణచందర్,అశోక్ రైతులు పాల్గొన్నారు

# బాలలపై లైంగిక దోపిడిని సమర్థవంతంగా నిర్మూలిద్దాం

**-అడిషనల్ డీసీపీ రవి, సైబర్ క్రైమ్ ఏసిపి గిరి కుమార్**




**హనుమకొండ జిల్లా ప్రతినిధి నవభారత్ ఆగష్టు 25**

గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధి లోని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం వరంగల్ హనుమకొండ సుబేదారి లోని అసంత భవన్ నందు చిల్డ్రన్ ఫౌండేషన్ ఇండియా బెంగళూరు, ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ సంయుక్తంగా తెలంగాణ రాష్ట్రం లోని ఎంపిక చేయబడిన ఎన్జీవోల కు ఆన్లైన్లో బాలల లైంగిక దోపిడిని నిర్మూలించుట లో ఎన్జీవో ల పాత్ర అనే అంశం పైన కన్సల్టేషన్ ను సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమాని కి ముఖ్య అతిథిగా అడిషనల్ డిసిపి హాజరై మాట్లాడుతూ సమాజం లో పిల్లల పట్ల ఆన్లైన్లో అత్యధికంగా నేరాలు జరుగుతున్నాయని, అదే విధంగా పిల్ల లు సోషల్ మీడియా ఇతర మాధ్యమాల ద్వారా కూడా కొన్ని సందర్భాల లో వారి లో కూడా నేరా ప్రవర్తన పెరుగుతుందని, అదే కాకుండా అత్యధికంగా పిల్లలు ఆన్లైన్లో వేధింపుల కు గురవుతున్నారని, ముఖ్యంగా ఆడపిల్ల లు ఆన్లైన్లో లైంగిక వేధింపుల గురవుతున్నారన్నారు.ఈ సందర్భంగా హాజరైన తెలంగాణ రాష్ట్రా లు నుండి హాజరైన ఎన్జీవోల కు సమాజాన్ని మేల్కొల్పే విధంగా సైబర్ నేరాల పైన, ముఖ్యంగా ఆన్లైన్లో బాలల పైన జరుగుతున్న లైంగిక వేధింపుల పైన సమాజ అవగాహన కొరకు సమర్ధ వంతంగా కలిసి కృషి చేయాలని తెలిపారు.ఎవరైనా పిల్లల పట్ల కానీ, మహిళల పట్ల ఆన్లైన్లో గాని, బహిరంగ ప్రదేశాల్లో గాని అసభ్యంగా ప్రవర్తించినట్టయి తే, నేరుగా పోలీసు 100, లేదా 1930కు సమాచారం అందించాలన్నారు.ఈ కార్యక్రమం లో సైబర్ క్రైమ్ ఏసిపి కలకోట గిరికుమార్ హాజరై మాట్లాడుతూ సమాజం లో అత్యధికంగా విద్యావంతులు ఈ యొక్క సైబర్ నేరాల కు గురవుతున్నారని సైబర్ నేరాల పట్ల పిల్లలను, పెద్దలను తల్లి దండ్రుల ను సమాజం లో ఉన్న అన్ని వర్గాల ను అప్రమత్తం చేసి దీనిపైన అవగాహన పెంచడమే దీనికి ముఖ్యమైన కార్యచరణమని సూచించారు.ఈ కార్యక్రమం లో చిల్డ్రన్ ఫౌండేషన్ బెంగళూరు ఇండియా ప్రోగ్రాం మేనేజర్ శుభ్రత్ హాజరై వర్క్ షాప్ లో పాల్గొన్న ఎన్జీవోల కు శిక్షణ మెటీరియల్ అందించారు.అతిథుల చేతుల మీదుగా పిల్లల రక్షణ మెటీరియల్ ఆవిష్క రించారు. ఈ కార్యక్రమం లో హనుమకొండ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్పర్సన్ డాక్టర్ అన్నమనేని అనిల్ చందర్ రావు, మహబూబాద్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె నాగమణి,ఎఫ్ఎం శ్రామిక వికాస కేంద్రం డైరెక్టర్ లక్ష్మణరావు, ప్రసాద్, ఎఫ్ఎం సాంఘిక సేవా సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్లు బత్తుల కరుణ, ఎర్ర శ్రీకాంత్, సైబర్ క్రైమ్ సబ్ ఇన్స్పెక్టర్ శివకుమార్, తెలంగాణ రాష్ట్రం నుండి వివిధ జిల్లాల నుండి ఎన్జీవోలు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన అర్జీలను స్వతరమే పరిష్కరించాలి..

## జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్త



**నవభారత్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా 25 ఆగస్ట్ 2025**

గ్రీవెన్స్ లో ప్రజల నుండి స్వీకరించి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించుటకు తక్షణమే చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజలు అందించిన దరఖాస్తులను అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి జిల్లా రెవెన్యూ అధికారి జె.ఎల్.బి. హరిప్రియ తో కలిసి ఆమె స్వీకరించారు. ప్రజలు నుంచి వివిధ సమస్యల తో కూడిన దరఖాస్తులు వచ్చాయని, ఈ ప్రజావాణిలో ఇందిర్మ ఇందు (హౌసింగ్) మున్సిపాలిటీ, పెంన్ష న్లు, రెవెన్యూ మెడికల్, వ్యవసాయ శాఖ, వివిధ శాఖలకు సంబందించిన మొత్తం (95) దరఖాస్తులను స్వీకరించి, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అట్టి దరఖాస్తుపై ఎండార్స్మెంట్ చేసి సంబంధిత శాఖల అధికారులకు అందజేసి జాప్యం లేకుండా దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని అవసరమైతే క్షేత్రస్థాయిలో పర్యటించి సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ ప్రజాభవన్ లో నిర్వహిస్తున్న ప్రజా దర్బార ద్వారా వచ్చిన దరఖాస్తుల పురోగతిపై ఆమె సమీక్షించారు, పెండింగ్లో ఉన్న ఆర్జీలపై జాప్యం లేకుండా ప్రత్యేక దృష్టి సారించి, వేగంగా పరిష్కరించాలని ఆమె స్పష్టం చేశారు. పరిష్కరించిన దరఖాస్తుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో ఆప్లోడ్ చేయాలని తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించడమే ప్రజావాణి యొక్క ముఖ్య ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు. ప్రజలకు జిల్లా నలుమూల నుండి వచ్చి సమస్యలతో కూడిన ఫిర్యాదులు సమర్పిస్తున్నందున, ప్రజావాణిపై నమ్మకం కల్పించే బాధ్యత అధికారుల పై ఉందని ఆమె తెలిపారు. అలాగే తిరస్కరణకు గురైన దరఖాస్తులపై తప్పక రిమార్కులు వ్రాయాలని స్పష్టం చేశారు. ఈ ప్రజావాణిలో జిల్లాలోని అన్ని శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రెండు పడక గదులను తనిఖీ..

## లబ్ధిదారులకు అన్ని మౌళిక సదుపాయాలు కల్పించాలి.. జిల్లా కలెక్టర్ మను చౌదరి..

**నవభారత్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా 25ఆగస్ట్ 2025**





రెండు పడక గదుల నివాస ప్రాంతంలో అన్ని మౌళిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ యం. మనుచౌదరి ఆదేశించారు. శామీర్ పేట్ మండలంలోని మురహరపల్లి గ్రామంలోని రెండు పడకల గదుల(అపార్ట్మెంట్) సముదాయాలను అదనపు కలెక్టర్ రాధికా గుప్తా తో కలిసి జిల్లా కలెక్టర్ సోమవారం పరిశీలించారు. 2 %దీఎఖ% లో సరిపడ నీటి వసతి కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఫారెస్టు అనుమతులలో కొంత జాప్యం జరుగుతున్నందున పరిపాలన అనుమతులకై ఉన్నత అధికారులతో సంప్రదించి సత్వరమే పరిష్కరించాలని అటవీ, మీషన్ భగీరథ అధికారులు ఆదేశించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో ముచ్చటిస్తూ వారి యొక్క సమస్యలు ఎమైనా ఉన్నాయా అని అడుగా ప్రహారిగోడ నిర్మించాలని కలెక్టర్కు విన్నవించగా వెంటనే కలెక్టర్ స్పందిస్తూ ప్రహారి గోడ నిర్మాణాకి అయ్యే కావల్సిన నివేదికలు వెంటనే సమర్పించాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కరెంట్ తో పాటు ఇంకా ఏమైనా మిగిలిఉంటే అట్టి పనులు త్వరతగతిన పూర్తి చేయాలని అలాగే అన్ని మౌళిక సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం రాంపల్లి సమీపంలో నిర్మించిన రెండు పడక గదులను సందర్శించి కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి రమణమూర్తి, శామీర్పేట్ తహాశీల్లార్ యాదగిరి రెడ్డి, అటవీ శాఖ, విద్యుత్ శాఖ, ఆర్ అండ్ బి శాఖ, మిషన్ భగీరథ శాఖ అధికారులతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కురవి మండల కేంద్రంలో రైతుల ధర్నా





**నవభారత్ డోర్నకల్ ప్రతినిధి ఆగస్టు 25 ం**

కురవి మండల కేంద్రం లోని సహకార బ్యాంకు వద్ద రైతులు మరియు ప్రతిపక్ష పార్టీ బి ఆర్ ఎస్ కు చెందిన నాయకులు యూరియా కొరకు ధర్నా చేయడం జరిగింది ఈ ధర్నా కార్యక్రమంలో ప్రతిపక్ష పార్టీకి చెందిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యానాయక్ పాల్గొని గతంలో మా ప్రభుత్వ హయాంలో ఏ ఒక్క సంవత్సరం కూడా యూరియా కొరత రాకుండా రైతులకు సకాలంలో యూరియాను అందించినాము ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క డొల్లతనం వల్ల రైతులు రోజుల తరబడి సొసైటీల ముందు ఎరువుల షాపుల ముందు వేచి చూడవలసిన పరిస్థితి వచ్చిందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా మేల్కొని రైతులను ఇబ్బంది పెట్టకుండా రైతులకు సకాలంలో యూరియా మరియు ఎరువులను అందించాలని పేర్కొన్నారు ఈ ధర్నా కార్యక్రమంలో రెడ్యా నాయక్ తో పాటు టిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ కురవి ఎంపీపీ బజ్జూరి ఉమా పిచ్చిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు తోట లాలయ్య, మాజీ ఎంపీటీసీ చిన్నంబాస్కర్, నూతక్కి నరసింహారావు, గుగులోతు రవి, కొనతం విజయ్, రాజు, ఇరుగు వెంకన్న పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 9న చలో పరేడ్ గ్రౌండ్ (సికింద్రాబాద్)

## వికలాంగుల, చేయూత పెన్షన్ దారుల "మహా గర్జన" సభని విజయవంతం చేయాలి:



**నవభారత్ దుబ్బాక ఆగష్టు 25.**

మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వి హెచ్ పి ఎస్(వికలాంగుల హక్కుల పోరాట సమితి)– సి హెచ్ పి ఎస్ (చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి) దుబ్బాక నియోజకవర్గం పెద్దగుండవెల్లి గ్రామం లో సమావేశం సోమవారం జరిగింది. ఎండీ షాదులు దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్, ఎద్దు కుమార్ అధ్యక్షులు, ఇస్తారీ గల్ల రాజయ్య సీనియర్ నాయకుడు, జీడీ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం (చేయూత) ఆసరా పెన్షన్ దారులకు రూ:2000 నుండి రూ: 4000 వరకు, వికలాంగులకు రూ: 4000 నుండి రూ: 6000 వరకు, కండరాల క్షీణించిన వారికి రూ: 15000 రూపాయలు పెంచి ఇవ్వాలని, కొత్తగా పెన్షన్ దరఖాస్తు చేసుకున్న వారికి వెంటనే మంజూరు చెయ్యాలి లేకుంటే ఈ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 45 లక్షల ఆసరా పెన్షన్ దారులు రాష్ట్ర ప్రభుత్వంపై తిరుగుబాటు చేస్తారని చెప్పడం జరిగింది.వి హెచ్ పి ఎస్ పెద్దగూడవెల్లి నూతన కమిటీఎన్నిక.అధ్యక్షులు: బి ఎల్లయ్య, ఉపధ్యక్షులు బి బాబు,ప్రధాన కార్యదర్శి.: టీ శ్రీను, కోశాధికారి: బి ఎల్లయ్యకార్యవర్గ సభ్యులు: ఏ దేవాలక్ష్మి. డి స్వామి. జి మల్లయ్య పాల్గొన్నారు.వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు పాల్గొన్నారు.

# నూతన అడిషనల్ డీసీపీ అడ్మిన్‌గా బాధ్యతలు స్వీకరించిన సిహెచ్. కుశల్కర్

**నవభారత్ సిద్దిపేట ఆగష్టు 25.**



నూతన అడిషనల్ డీసీపీ అడ్మిన్ గా బాధ్యతలు స్వీకరించిన సిహెచ్. కుశల్కర్ పోలీస్ కమిషనర్ బి. అనురాధ ని మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేను అందజేశారు. కమిషనర్ అడిషనల్ డీసీపీ అడ్మిన్ గా బాధ్యతలు స్వీకరించినందుకు అభినందించారు.సిహెచ్. కుశల్కర్ 1995 ఎస్ఐగా పోలీస్ డిపార్ట్మెంట్లో అరంగేట్రం చేసినారు. ఉమ్మడి నిజాంబాద్ జిల్లాలో పనిచేశారు. 2008 సంవత్సరంలో సీఐగా ప్రమోషన్ పొంది ఉమ్మడి నిజాంబాద్, హైదరాబాద్ సిటీలో పనిచేశారు. 2018 సంవత్సరంలో ఎసిపి గా ప్రమోషన్ పొంది సిసిఎస్ హైదరాబాద్ సిటీ, షాద్ నగర్, మహేశ్వరం ట్రాఫిక్ ఏసిపి గా పనిచేస్తూ అడిషనల్ ఎస్పీగా ప్రమోషన్ పొందారు. సోమవారం సిద్దిపేట అడిషనల్ డీసీపీ అడ్మిన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏఓ యాదమ్మ, గజ్వేల్ ఏసిపి నరసింహులు, సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, మొగిలి, శ్రీధర్ గౌడ్, ఇన్స్పెక్టర్లు వాసుదేవరావు, విద్యాసాగర్, ఉపేందర్, శ్రీను, కమిషనర్ కార్యాలయ సిబ్బంది తదితరుల పోలీస్ అధికారులు సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలు అందజేశారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించి శనివారంలోగా వివరాలను అందించాలి: కలెక్టర్ కే. హైమావతి.

**నవభారత్ సిద్దిపేట ఆగష్టు 25.**



సోమవారం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో ప్రజావాణి కార్యక్రమం ద్వారా జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో నుండి ప్రజల నుండి వివిధ సమస్యలపై ఆర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యలపై 281 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమం పై ప్రజలకు ఎంతో విశ్వాసం ఉందని అందుకు తగ్గట్టు వివిధ శాఖలకు అందిన ఆర్జీలను ఆయా శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి త్వరగా పరిశీలించి శనివారంలోగా వివరాలను అందజేయాలని ఆదేశించారు. అనంతరం పోస్ట్ ఆఫీస్ ద్వారా ముఖ గుర్తింపు పద్ధతి ద్వారా పింఛన్ల పంపిణీ కోసం ఉపయోగించేందుకు డిఆర్డిఏ ద్వారా స్మార్ట్ ఫోన్లను జిల్లాలోని బ్రాంచ్ పోస్టుమాస్టర్లకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్, డిఆర్ఓ నాగరాజమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం లో అలసత్వం తగదు

## జీ డబ్ల్యూ ఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

## బల్దియా ప్రధాన కార్యాలయం లో గ్రీవెన్స్ కార్యక్రమం

**వరంగల్ జిల్లా ప్రతినిధి నవభారత్ ఆగస్టు 25**



ప్రజావాణి ఫిర్యాదు ల పరిష్కారం లో అలసత్వం తగదని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. సోమ వారం గ్రీవెన్స్ (ప్రజావాణి) కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రదాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కమిషనర్ పాల్గొని ప్రజల నుండి దరఖాస్తు లను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు.ఈ సందర్భం గా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారి గా,ఇంజనీరింగ్ 34, హెల్త్, సానిటేషన్ 06, ప్రాపర్టీ టాక్స్ (రెవెన్యూ) 01, టౌన్ ప్లానింగ్ 45, నీటి సరఫరా 02, మొత్తం 88,ఈ కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి , ఇన్చార్జి ఎస్ ఈ, సిటీ ప్లానర్ లు మహేందర్, రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, హెచ్ ఓ లక్ష్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరత పైన నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమం

## బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో రైతులకు మద్దతుగాో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**నర్సంపేట నవభారత్ ఆగస్టు 25**

ఈ సందర్భంగా మాట్లాడుతూ..రైతులకు సరైన సమయంలో పంటలకు కావలసిన యూరియాను సప్లై చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది.. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ రెండు పార్టీలు కూడా యూరియా కొరత సృష్టించి రైతులను మోసం చేస్తున్నాయి.. రెండు ప్రభుత్వాలు, పార్టీలు ఒకరిపై ఒకరు నెపం వేసుకొని తప్పించుకు తిరుగుతున్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో రైతులు తీవ్రమైన కష్టాలను ఎదుర్కొంటున్నారునానో యూరియా పైన రైతులకు సరైన అవగాహన కల్పించకుండానే షరతులు పెట్టి యూరియా బస్తాలు కొనాలంటే నానో ఏరియా కొనాలని రైతులను వేధిస్తున్నారు.. బయట మార్కెట్లో నానో యూరియా తక్కువ ధరకు లభించినప్పటికీ రైతులకు అధిక ధరకు నానో యూరియాను బలవంతంగా అమ్ముతు రైతులను ఆర్థికంగా దోపిడీ చేస్తున్నారు..నర్సంపేట నియోజకవర్గం లో ప్రతిచోట వేలమంది రైతులు యూరియా కోసం ఆందోళన చేస్తుంటే స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి స్పందించకపోవడం దురదృష్టకరం..నర్సంపేట నియోజకవర్గం ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు ఇంత అసమర్థ మైన, జవాబు దారి తనం లేని ఎమ్మెల్యేను ప్రజలు ఇప్పటివరకు చూడలేదు....కాంట్రాక్టు పనులలో, సంక్షేమ పథకాల పేరుతో కమిషన్లు వసూలు చేయడమే తప్ప ఈ కాంగ్రెస్ నాయకులు నియోజకవర్గ అభివృద్ధినీ ఏనాడూ పట్టించుకోలేదు.. గాలికి గెలిచిన ముఖ్యమంత్రి గాలిలో గెలిచిన ఎమ్మెల్యే రైతుల యూరియా సమస్య పట్ల చిత్తశుద్ధి లేదు.. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 10 సంవత్సరాలు రైతులను కంటికి రెప్పలా కాపాడుకున్నారు ఏనాడు కూడా యూరియా కొరత అనే సమస్య ఉత్పన్నం కాలేదు.. రాష్ట్రంలోని రైతులకు రెండు పంటలకు సరిపడా సాగునీరు అందించి, ఎరువులు అందించి పెట్టుబడి సాయం కింద రైతుబంధు అందించి రైతును అందుకున్నది కేసీఆర్ ప్రభుత్వం.. ఓట్లకోసం రైతులకు అనేక హామీలు ఇచ్చారు ఇవాళ గద్దెనెక్కిన తరువాత రైతులను ఏ దుస్థితి తీసుకువచ్చారో గత నెల రోజులుగా యూరియా కొరకు ఆందోళన చేపడుతున్న కూడా బిఆర్ఎస్ పార్టీ వాళ్ళే కావాలనే ధర్నాలు చేపిస్తున్నారు అని దుష్ప్రచారానికి ఒడిగడుతున్నారు రాష్ట్రాన్ని నడిపే కాంగ్రెస్ పార్టీ వాళ్లేమో కేంద్ర ప్రభుత్వం బిజెపి పైన నెట్టుతున్నారు కేంద్రం నడిపే బిజెపి పార్టీ ఏమో కాంగ్రెస్ పార్టీ మీద నేడుతున్నాడు ఎవరు ఏది నెట్టినా ఒకరు చిన్న దొంగ ఇంకొకరు పెద్ద దొంగ రాష్ట్రానికి రావాల్సినటువంటి యూరియా కెసిఆర్ నాయకత్వంలో 10 సంవత్సరాల ప్రభుత్వంలో మే 30 వరకు వానకాలం సీజన్ కు 40 శాతం మించి పి ఏ సి ఎస్ గోదాం లలో నిల్వలు ఉంచడం జరిగింది... కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రికి మంత్రులకు ఎమ్మెల్యేలకు 12 శాతం కమిషన్ల పైనున్న చిత్తశుద్ధిగాని జాగ్రత్తలు గానీ రైతుల పట్ల తీసుకోకపోవడమే ఈ దుస్థితికి కారణం రైతులు 10 ఏండ్ల తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పరిస్థితి కంటే ఇంకా ఘోరమైన పరిస్థితికి రైతులువచ్చారు... రైతుల యొక్క యూరియా సమస్యను తీర్చకపోతే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులు తగిన బుద్ధి చెబుతారు..ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ,సీనియర్ నాయకులు, పి ఏ సి ఎస్ ఛైర్మెన్,డైరెక్టర్, క్లస్టర్ బాధ్యులు మండల పార్టీ నాయకులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు గ్రామ పార్టీ అధ్యక్షులు అనుబంధ సంఘాల నాయకులు రైతు నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు..

# ప్రజావాణి ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి

## ప్రజావాణికి 51 ఫిర్యాదులు. –జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ములుగు జిల్లా ప్రతినిధి/నవభారత్ ఆగస్టు 25:**



ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 51 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 20, గృహ నిర్మాణ శాఖ 10, పెన్షన్ 2, ఉపాధి కల్పన 2 , ఇతర శాఖలకు సంబంధించినవి 17 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీలను స్వయంగా పరిశీలించిన కలెక్టర్ పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు మానవతా దృక్పథంతో పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వా జాబ్ ల పేరుతో మోసం చేసిన వ్యక్తి అరెస్టు. ఏ ఎస్పీ శివం ఉపాధ్యాయ

**ములుగు జిల్లా ప్రతినిధి/నవభారత్ ఆగస్టు 25:** ప్రభుత్వా ఉద్యోగాల పేరుతో, అమాయక ప్రజలను మోసం చేస్తున్న వ్యక్తి తేజవత్ అనిల్ నాయక్ ఏకేతన్ వ్యక్తిని అరెస్టు చేశామని, పోలీస్ శాఖ ఏటూరునాగారం ఏ ఎస్పీ శివం ఉపాధ్యాయ తెలిపారు. ఈ సందర్భంగా ఏ ఎస్పీ మాట్లాడుతూ సోమవారం ఉదయం వెంకటాపురం పోలీస్ స్టేషన్ ఎస్.ఐ కె. తిరుపతి రావు విధి నిర్వహణలో భాగంగా తన సిబ్బందితో వెంకటాపురం లోకల్ లో పెట్రోలింగ్ చేయుచుండగా, బస్ స్టాండ్ వద్ద ఉన్న పబ్లిక్ ని తనిఖీ చేస్తుండగా, ఒక వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించడంతో అతని వివరాలు అడిగి తెలుసుకొనగా అతని పేరు తేజవత్ అనీల్ నాయక్ ఏ కేతన్ %ం/శీ% లక్ష్మణ్, %=/శీ ఎ.చీశీ%.5-1-30/9, కవిరాజ్ నగర్, ఖమ్మం అని చెప్పడంతో, ఎస్ఐ అతనిపై వెంకటపురం పోలీస్ స్టేషన్ లో పిర్యాదులు వచ్చాయన్నారు. అమాయక ప్రజలకు గవర్నమెంట్ జాబ్ లు ఇప్పిస్తానని డబ్బులు తీసుకొని,మోసం చేసిన కేసులో నిందితుడని భావించి అదుపులోకి తీసుకొవడం జరిగిందన్నారు. ఇట్టి కేసు వెంకటాపురం సి ఐ యం. రమేష్, కేసు నమోదు చేయడం జరిగిందని ఏ. ఎస్పీ పేర్కొన్నారు. అతను చెప్పిన ప్రకారం తేజవత్ అనీల్ నాయక్ ఏ కేతన్ అనే వ్యక్తి తనకు సెక్రటేరియట్ లో సీనియర్ ప్రభుత్వ అధికారులతో పరిచయాలు ఉన్నాయని, రాజకీయ నాయకులతో పలుకుబడి ఉన్నదని,నిరుద్యోగ యువతని లక్ష్యంగా



చేసుకొని వారి అవసరాన్ని ఆసరాగా తీసుకొని,వారికి నఖిలీ ఐ.డి కార్డులు, నఖిలీ ప్రభుత్వ ఉత్తర్వుల కాపీలు చూపించి,వారికి (పభుత్వ సెక్టార్ లలో జాబ్ లు ఇప్పిస్తానని మోసం చేస్తుంటాడన్నారు. ఈ క్రమంలో 2019 సం,,లో వెంకటాపురంకు చెందిన గొంది లావణ్య అనే ఆమెకు పరిచయమై,ఆమెకు (టాన్స్కో డిపార్ట్మెంట్ లో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి,అతను తయారు చేసుకున్న నఖిలీ ఐ.డి కార్డులు, నఖిలీ ప్రభుత్వ ఉత్తర్వుల కాపీలు చూపించి,ఆమెకు ఉద్యోగం ఇస్తున్నట్లు అక్కడ, ఇక్కడ కారు లో తిప్పి, ఆమె ద్వారా ఆమెకు సన్నిహితులైన ఇర్పా రామకృష్ణ, ఇర్పా శ్రీలేఖ, గొండి మురలి కృష్ణ, బోదేబోయిన ప్రశాంత్, జిమ్మిడి నర్సింహారావు, చెన్నూరి మహేశ్వరి, ఉమా శంకర్, చైతన్య, మన్మధ రావు, కల్యాణ్ దొర, యాలం పద్మ, సుమా, సరిత, విజయలక్ష్మి, వెంకటలక్ష్మి, పవన్, ఐ(మాన్, అజ్మల్, మహేశ్, లక్ష్మి, ఆదిలక్ష్మి, సుమలత, తాళ్ళ సునీల్, పార్వతి, మురళి అనే వ్యక్తులను కూడా తన మోసపూరిత మాటలతో నమ్మించి, తన వద్ద ఉన్న నఖిలీ ఐ.డి కార్డులు, నఖిలీ ప్రభుత్వ ఉత్తర్వుల కాపీలను చూపించి అందరి వద్ద నుండి 2020-2022 సం,,లో మొత్తంగా రూ: 72,00,000/- నగదు తీసుకొని మోసం చేసి తిరుగుతున్నాడని వెల్లడించారు. ఈ సందర్భంగా పోలీస్ కు పట్టు బడిన్నారని, ప్రజలు, అమాయక యువత, నిరుద్యోగులు ఉద్యోగాలు ఇస్తామని చెప్పే వారి మాటలు నమ్మి మోస పోవద్దని కోరారు.

## యూరియా కొరతపై దృష్టి పెట్టి రైతులందరికీ ఎటువంటి ఇబ్బంది లేకుండా యూరియా అందజేయాలి

### బిఆర్ఎస్ లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షులు -కొట్టి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వినతిపత్రం



**నవభారత్ కొత్తగూడెం ఆగస్టు 25** సోమవారం రోజు బి ఆర్ ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపుమేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు మరియు కొత్తగూడెం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇన్చార్జ్ వనమా వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు బి ఆర్ ఎస్ లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లో నెలకొన్న యూరియా కొరత పట్ల దృష్టి పెట్టి రాష్ట్రంలోని రైతులందరికీ ఎటువంటి ఇబ్బంది లేకుండా యూరియా అందజేయాలని లేనియెడల కాంగ్రెస్ ప్రభుత్వం పై రైతుల తిరుగుబాటు తప్పదని కొట్టి వెంకటేశ్వరరావు గారు తెలియజేస్తూ లక్ష్మీదేవి పల్లి రైతు వేదిక నందు వ్యవసాయ శాఖ ఏ ఓ కి వినతి పత్రం అందజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ రైతు సంఘం నాయకులు కొత్తగూడెం మున్సిపల్ వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్, బట్టు కనకరాజు, బానోత్ శ్రీకాంత్ నాయక్, చిర్రా వెంకన్న, తరాల మహేష్, లావుడియా వెంకటేష్, బద్రు ,భానోత్ రవి ,పొగాకు వెంకటేశ్వర్లు ,మాలోత్ రాజు ,కొంపల్లి వెంకన్న పరిపూర్ణ చారి, తరాల దాము, జక్కుల శీను, మాలోతు రాజు, లాల్ తండ శీను, మాజీ సర్పంచులు కోరెం చంద్రశేఖర్ ,తాడూరి రజాక్ మాజీ వార్డు సభ్యులు పొదిలి వెంకటాచలం, కోట రాంబాబు గోనె సురేష్ తంబళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## గిరిజన దర్బార్‌లో వచ్చిన దరఖాస్తులకు సత్వరమే

### పరిష్కరించాలి.ఐటిడిఏ పఓ చిత్ర మిశ్రా.





**ములుగు జిల్లా ప్రతినిధి/నవభారత్ ఆగస్టు 25:** గిరిజన దర్బార్ లో వచ్చిన దరఖాస్తు లకు సత్వరమే పరిష్కరించాలని, ఏటూరునాగారం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి చిత్ర మిశ్రా సెక్టర్ అధికారులను ఆదేశించారు. సోమ వారం ఐటిడిఏ సమావేశం మందిరంలో గిరిజన దర్బార్ నిర్వహించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలల్లోని వివిధ మండలంలోని గ్రామాలకు చెందిన, గిరిజనులు, వివిధ సమస్యలు, అభివృద్ధి, తదితర వాటిపై దర్బార్ లోదరఖాస్తులు అధికారులకు అందచేశారు. దరఖాస్తులను ఏపిఓ జనరల్ జె. వసంత రావు, ఎస్ ఓ. యం. సురేష్ బాబు, మేనేజర్ వి. శ్రీనివాస్ స్వీకరించారు. ఈ కార్యక్రమం లో వివిధ సెక్టర్ అధికారులు, సిబ్బంది, గిరిజనులు, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులుగా టీ. వెంకట్రాములు



**ములుగు జిల్లా ప్రతినిధి/నవభారత్ ఆగస్టు 25:** భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర4వ మహాసభలు ఇటీవల మేడ్చల్ జిల్లా గాజుల రామారంలో నిర్వహించిన సందర్భంగా,వరంగల్ కు చెందిన తాటిపాముల వెంకట్రాములు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యునిగా 14 వ సారి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల పలువురు పార్టీ ,ప్రజాసంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలియజేశారు. విద్యార్థి దశలోనే 1970లో సిపిఐ లో చేరిన వెంకట్రాములు అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ ,అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా, రాష్ట్ర బాధ్యతలు, సిపిఐ వరంగల్ ఉమ్మడి జిల్లా జిల్లా కార్యదర్శిగామూడు పర్యాయాలు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఏడు పర్యాయాలు బాధ్యతలను ఎంతో సమర్థవంతంగా నిర్వహించి ప్రజా సమస్యలపై ,జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం అనేక పోరాటాలునిర్వహించి ప్రజల మన్ననల పొందారు. ప్రస్తుతం భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులుగా, బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులుగా, చేతి వృత్తి దారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, తెలంగాణ చేనేతకార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా పలు బాధ్యతలనునిర్వహిస్తున్నారు. 1982లో ఖమ్మంలో జరిగిన మహాసభలో మొదటిసారిగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడిగా ఎన్నికై ఉమ్మడి రాష్ట్రంలో పది సార్లు, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నాలుగు సార్లు రాష్ట్ర సమితి సభ్యులుగా ఎన్నిక కావడం, గత 43 సంవత్సరాలుగా సుదీర్ఘకాలంగా రాష్ట్ర సమితి సభ్యులుగా కొనసాగుతుండటం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.తనపై నమ్మకంతో రాష్ట్ర సమితికి ఎన్నుకున్న రాష్ట్ర మహాసభ ప్రతినిధులకు, నాయకత్వానికి వెంకట్రాములు కృతజ్ఞతలు తెలిపి ప్రజా సమస్యలపై అంకితభావంతో దీక్షతో కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## పూర్వ ప్రాథమిక (ప్రీ ప్రైమరీ)తరగతుల ప్రారంభం

### - ఎస్.వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాశాఖాధికారి.






**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవభారత్ ఆగస్టు 25.** సంగారెడ్డిజిల్లాసదాశివపేట మండలంలోని వెల్టూర్ ప్రాథమిక పాఠశాలలో పూర్వ ప్రాథమిక (ప్రీ-ప్రైమరీ) తరగతులను జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.వెంకటేశ్వర్లు చేతుల మీదుగా సోమవారం రోజున ప్రారంభించడం జరిగిందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఆదేశం మేరకుసంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా మొత్తం 89 పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతులను ప్రారంభించడం జరిగిందని, ప్రస్తుతం ప్రైవేట్ పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతుల్లో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్నందున, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు, ప్రీ ప్రైమరీ తరగతులను ప్రారంభించడం జరిగిందని దీనివల్ల ప్రభుత్వ పాఠశాలలో కూడా విద్యార్థుల సంఖ్యను పెంచుకొనే అవకాశం ఉందని తెలిపారు,సదాశివపేట మండలంలో వెల్టూర్ ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు, మునుముందు రాబోయే రోజుల్లో కూడా జిల్లాలో చాలా ప్రాథమిక పాఠశాలలో, ప్రైమరీ తరగతులు ప్రారంభం కాబోతాయని తెలిపారు,ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎన్.శంకర్, మండల నోడల్ అధికారి సుధాకర్, కాంప్లెక్స్ హెచ్.ఎం రాజశ్రీ ,ఉన్నత మరియు ప్రాథమిక పాఠశాల హెచ్.ఎంలు కుబ్యా నాయక్, రాం నర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్ సంగమేశ్వర్, విద్యార్థుల తల్లిదండ్రులు,పాఠశాల టీచర్స్,సిఆర్పిలు రాజేశ్వర్, నాగేష్ మరియు పాల్గొన్నారని జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.వెంకటేశ్వర్లు తెలిపారు.

## ఎస్సీల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తా

### -బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసి నాగరాజు



**కుత్బుల్లాపూర్, నవభారత్, ఆగస్టు 25** ఎస్సీల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి, కారుణ్య వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ దాసి నాగరాజు అన్నారు. కూకట్పల్లిలోని ఎల్లమ్మబండలో గల దళిత కాలనీకి చెందిన కొందరు దళిత నాయకులు వారి సమస్యలపై దాసి నాగరాజును సంప్రదించగా ఆయన స్పందించి ఆదివారం వారి కాలనీలో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని దాసి నాగరాజు తెలిపారు. అనంతరం దళిత నాయకులు కమ్యూనిటీ హాల్ నిర్మాణం అలాగే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు కోసం విన్నవించగా దానికి ప్రతిస్పందించి కారుణ్య వెల్ఫేర్ సొసైటీ సంస్థ ద్వారా వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. డాక్టర్ దాస్ నాగరాజు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీల అభ్యున్నతి కోసం చేవెళ్ల డిక్లరేషన్ను ప్రకటించారని, కానీ అది కాగితాలకే పరిమితమైందని, ఎస్సీల అభ్యున్నతి కోసం వారు ఆలోచించడం మానేశారని తీవ్రంగా విమర్శించారు. ఎస్సీలకు ఎలాంటి ఆపద వచ్చిన తాను అండగా ఉంటానని, వారి అభ్యున్నతికి భారతీయ జనతా పార్టీ తరుపున నిరంతరం పోరాటం చేస్తానని పేర్కొన్నారు. అనంతరం దళిత నాయకులు డాక్టర్ దాసి నాగరాజును శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వెంకట్, ప్రకాష్, కృష్ణ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ప్రమోషన్ కమిటీ మీటింగ్ నిర్వహించిన జిల్లా కలెక్టర్ కె. హైమావతి




**నవభారత్ సిద్దిపేట ఆగష్టు 25.** సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ప్రమోషన్ కమిటీ మీటింగ్ జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూజిల్లాలో యువత కి ఉద్యోగ ఉపాధి అందించడం కోసం పరిశ్రమలు స్థాపన ముఖ్యమైనదని, టీజీ - ఐ పాస్ లో వివిధ పరిశ్రమలు నెలకొల్పడానికి దరఖాస్తు పెట్టుకున్న అన్ని ఆయా డిపార్ట్మెంట్ వారిగా వేరిఫై చెయ్యాలని,ఒకవేళ యూనిట్ నెలకొల్పడానికి సుముఖంగా లేనియెడల డిలీట్ చెయ్యాలని తెలిపారు. అలాగే అన్ని పరిశ్రమల్లో కార్మికులకు ఇన్సూరెన్స్ చేయించాలనీ అధికారులను ఆదేశించారు. ఈ కమిటీలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి గణేష్ రామ్, ఎల్డిఎం హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత




**నవభారత్ మహబూబాబాద్ ప్రతినిధి ఆగస్టు 25** అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమారసోమవారం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కాలుష్య నియంత్రణ మండలి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, మట్టి గణపతి లను పంపిణీ చేయడం జరిగింది,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. అనిల్ కుమార్, పోస్టర్ ఆవిష్కరించి, కలెక్టరేట్ ఉద్యోగులకు, సిబ్బందికి ప్రజలకు మట్టి గణపతుల విగ్రహాలను పంపిణీ చేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ కాలుష్య నియంత్రణ కోసంప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో చేసిన విగ్రహాల స్థానంలో మట్టి విగ్రహాలను ప్రతిష్టించాలని,కాలుష్యం నియంత్రణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు,అందులో భాగంగా కాలుష్య నియంత్రణ మండలి, ఉమ్మడి వరంగల్ వారి ఆధ్వర్యంలో మట్టి గణపతిల విగ్రహాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు,ఈ కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, డిడి గ్రౌండ్ వాటర్ వేముల సురేష్, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, కాలుష్య నియంత్రణ మండలి సైంటిస్ట్ శ్రీకాంత్, డిఎం సప్లై కృష్ణవేణి, ఎస్ డబ్ల్యూ ఓ శివ భాస్కర్, పూర్ణ, కలెక్టరేట్ సిబ్బంది ఉద్యోగులు పాల్గొన్నారు

## బెయిల్ కండిషన్లు ఉల్లంఘించిన సైబర్ నేరస్తుడు అరెస్ట్



**వరంగల్ జిల్లా ప్రతినిధి నవభారత్ ఆగస్టు 25** మార్చి 2025లో తిరుమల హ్యాచరీస్‌లో పనిచేసే మేకల శ్రీనివాస్‌కు ఒక నకిలీ నెంబర్ నుండి మెసేజ్ వచ్చి, తన స్నేహితు డు కొత్త నెంబర్ నుండి పంపాడని నమ్మించి, ఎంఎస్, ఓం సాయి ట్రేడర్స్ అకౌంట్‌కు రూ 1,68,00,000 లు రూపాయలు పంపించేశారు. తర్వాత అది సైబర్ మోసం అని గుర్తించి, శ్రీనివాస్ ఫిర్యాదు చేయగా వరంగల్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెంబర్ 21,2025 కేసు నమోదు చేశారు.విచారణ లో సంజీత్ కుమార్ సింగ్ పింటూ సింగ్ (ఉ.ప్ర.) నేరానికి సంబంధించి అరెస్ట్ చేయబడి, జైలు పంపించబడ్డాడు. అనంతరం కోర్టు షరతుల తో బెయిల్ ఇచ్చి, ప్రతి ఆదివారం వరంగల్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో సంతకం చేయాలని ఆదేశించింది.అయితే, నిందితుడు 03 ఆగస్టు న హాజరు కాలేదు. దాంతో ఏసిపి సైబర్ క్రైమ్ కోర్టు లో మెమో వేశారు. కోర్టు 19 ఆగస్టు న నిందితుడి ని మళ్లీ అరెస్ట్ చేయాలని ఆదేశించింది. ఈ మేరకు 24 ఆగస్టు న పోలీసులు నిందితుడి ని అరెస్ట్ చేసి కోర్టు లో హాజరుపరిచి, పరకాల సబ్ జైలుకు తరలించారు.బెయిల్ షరతు లు ఉల్లంఘిస్తే కోర్టు ద్వారా బెయిల్ రద్దు చేసి తిరిగి జైలు కు పంపిస్తామని అధికారు లు హెచ్చరించారు.ఈ సందర్భం లో టిజి సిఎస్బి డైరెక్టర్ శిఖా గోయల్, ఏసీపీ కలకోట గిరికుమార్ అభినందించారు.

## సూరీమేని జనార్ధన్ అకాల మరణం సిపిఐ పార్టీకి తీరని లోటు

### ఆయన పార్ధివ దేహానికి ఎర్ర జెండా కప్పి పూలమాలతో నివాళు లర్పించిన సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా



**నవభారత్ కొత్తగూడెం ఆగస్టు 25** కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని రామవరం 19వ డివిజన్లోని వనం దాస్ గడ్డ శాఖ కార్యదర్శి సూరీమేని జనార్ధన్ అకాల మరణం సిపి ఐ పార్టీకి తీరనిలోటని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా అన్నారు. బ్రెయిన్ డెడ్ తో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వనందాస్ గడ్డ శాఖా కార్యదర్శి, ఆటో వర్కర్స్ యూనియన్ పట్టణ నాయకులు సూరీమేని జనార్ధన్ మరణ వార్త తెలుసుకున్న సాబీర్ పాష ఆయన పార్థివదేహాన్ని సందర్శించి పార్టీ జెండా కప్పి పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించారు. వనం దాస్ గడ్డ ప్రాంతం అలాగే సిపిఐ పార్టీకి ఆయన మరణం తీరనిలోటని ఆవేదన వ్యక్తం చేశారు. నేటి ఆకర్షిత రాజకీయాల్లో తాను నమ్మిన పార్టీ సిద్ధాంతం కోసం, ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా ఈ ప్రాంత సిపిఐ నిర్మాణం కోసం ఆయన తుది శ్వాస వరకు సిపిఐ పార్టీ లో ఉండి మరణించారని అన్నారు. ఆయన మరణం పట్ల సంతాపాన్ని వ్యక్తం చేసి వారి కుటుంబ సభ్యులకు సిపిఐ పార్టీ అండగా ఉంటుందని వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం 30 ఆటోలతో ర్యాలీగా వెళ్లి అంతిమ సంస్కారాన్ని నిర్వహించారు. ఆయన పార్థివ దేహాన్ని సందర్శించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య ,జిల్లా కౌన్సిల్ సభ్యులు మునిగడప వెంకటేశ్వర్లు , బుక్య శ్రీనివాస్ మునిగడప పద్మ, రామవరం బ్రాంచ్ కార్యదర్శి మరి గోపి, నాయకులు తుముల శ్రీనివాస్, మండల రాజు, గుత్తుల శ్రీనివాస్, కమల్ సీనియర్ నాయకులు గంటాడు కోటేశ్వరరావు, బయన్న ఈశ్వరయ్య, అజ్మత్ పాషా, ఉన్నందాస్ గడ్డ శాఖ టు కార్యదర్శి ఎస్కే జలీల్, నాయకులు తోగరు నరేంద్ర కుమార్, బానోతు చందర్, గుగులోతు శంకర్ ఏవైఎఫ్ జిల్లా నాయకులు ఖయ్యూం బానోత్ శ్రీనివాస్, దాట్ల శ్రావణ్ మహిళా నాయకురాలు మునిగడప పద్మ, కరిష్మా రత్నకుమారి, మహబూబి,షాహిన్, విజయలక్ష్మి ,భాగ్య, మార్తమ్మ ,కైసర్ తదితరులు పాల్గొన్నారు.

# వనమహోత్సవం 100% పూర్తి చేయాలి

## ఎకో ఫ్రెండ్లీ గణేశ్ విగ్రహాల ప్రోత్సాహం.

## స్వచ్ఛంద సంస్థల సహకారంతో పర్యావరణ పరిరక్షణ. అధికారులు క్షేత్రస్థాయిలోపర్యటిం చాలి





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవభారత్ ఆగస్టు 25.** జిల్లాలో వనమహోత్సవ కార్యక్రమాలను 100 శాతం పూర్తి చేయాలని కలెక్టర్ పీ.ప్రావీణ్య ఆదేశించారు. నాటిన ప్రతి మొక్కకు జియో ట్యాంక్ ఏర్పాటు చేసి, ఆన్లైన్‌లో నమోదు తప్పనిసరి చేయాలని సూచించారు. ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమం (హొమ్ షేడ్స్)ను కూడా సమగ్రంగా పూర్తి చేయాలని తెలిపారు. కలెక్టరేట్ కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలో నాటిన ప్రతి మొక్క వృథా కాకూడదని, ప్రతి మొక్కను సంరక్షించడానికి బాధ్యతవహించాలని .వనమహోత్సవకార్యక్రమాన్ని నూరు శాతం పూర్తి చేయాలనిఅన్నారు . ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమం (హొమ్ షేడ్స్)ను కూడా సమగ్రంగా పూర్తి చేయాలని తెలిపారు. జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలో ఎక్కడా పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.రెండు వారాల్లో పట్టణాలు, గ్రామాల్లో శానిటేషన్ వ్యవస్థ అదుపులోకి తీసుకురావాలని అన్నారు.మున్సిపల్ కమిషనర్లు, రెవెన్యూ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు కలిసి వసతి గృహాలను జాయింట్‌గా పరిశీలించి సమస్యలను వెంటనే పరిష్కరించాలి అని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి విద్యార్థికి మెనూ ప్రకారం పోషక విలువలు గల ఆహారం, శుద్ధమైన త్రాగునీరు అందించాలి , విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ తెలిపారు. వసతి గృహాలలో మౌలిక అవసరాలను గుర్తించి నివేదికలు సమర్పించాలని స్పష్టం చేశారు.వర్షాకా లంలో డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వసతి గృహాలు, పాఠశాలలు, కాలనీల పరిసరాల్లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా ప్రతిరోజూ పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. ఆసుపత్రులలో వైద్యులు, సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని కలెక్టర్



పేర్కొన్నారు. గణేష్ నవరాత్రి వేడుకలు సమీపిస్తున్న తరుణంలో జిల్లా అధికారులు, స్వచ్ఛంద సంస్థలు కలిసి ఎకో ఫ్రెండ్లీ మట్టి గణేశ్ విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. పర్యావరణాన్ని కాపాడే దిశగా ప్రజలందరూ మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించాలని జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య పిలుపునిచ్చారు.కలెక్టరేట్ కార్యాలయం లో జిల్లా కాలుష్య నియంత్రణ మండలి , వాసవి మా ఇల్లు స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీనిర్వహించారు .జిల్లా కలెక్టర్ పీ ప్రావీణ్య అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, నారాయణ ఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి తో కలిసి మట్టి వినాయక విగ్రహాలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పర్యావరణాన్ని కాపాడే దిశగా ప్రజలందరూ మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించాలని జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య పిలుపునిచ్చారు.మట్టి గణపతులను ప్రతిష్ఠించడం వలన పర్యావరణానికి మేలు జరుగుతుందని, కాలుష్యాన్ని తగ్గించడానికి ప్రజలు మట్టి గణపతులనే పూజించుకోవాలని సూచించారు . ఎకో ఫ్రెండ్లీ మట్టి గణేశ్ విగ్రహాలను ప్రోచాహించాలని కాలుష్య నియంత్రణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు .మట్టి విగ్రహాలు సహజంగా కరిగి పోయి నీరు, నేల స్వచ్ఛతను కాపాడతాయని ,అందువల్లన ప్రతి కుటుంబం ఎకో ఫ్రెండ్లీ గణపతిని ప్రతిష్ఠించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం కావాలి అని సూచించారు. స్వచ్ఛంద సంస్థలు ఎకో ఫ్రెండ్లీ మట్టి గణేశ్ విగ్రహాల పంపిణీ కార్యక్రమాలు చేపట్టి పర్యావరణ రక్షణకు తోడ్పాటును అందించిన స్వచ్ఛంద సంస్థల కు సహకారాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ ,మాధురి , డి ఆర్ ఓ పద్మజ రాణి , జడ్పీ సీఈఓ జానకిరెడ్డి ,వాసవి మా ఇల్లు స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు తోపాజి అనంతకిషన్, ,జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ జయంతి వర్ధంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

## ఐలమ్మ విగ్రహ నిర్వహణ కమిటీ అధ్యక్షులు దయాకర్.



**ములుగు జిల్లా ప్రతినిధి/నవభారత్ ఆగస్టు 25:** ఏటూరు నాగారం ఆగస్టు 25 చాకలి ఐలమ్మ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా చేపట్టాలని, చాకలి ఐలమ్మ విగ్రహ నిర్వహణ కమిటీ అధ్యక్షుడు పర్వతాల దయాకర్ ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలో వై జంక్షన్ లో ఇటీవల ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద విగ్రహ నిర్వహణ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. కమిటీ అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన రజక సంఘం సభ్యులు పర్వతాల దయాకర్ ను అధ్యక్షుడిగా, ఉపాధ్యక్షులుగా చింతలపల్లి సుమన్, ప్రధాన కార్యదర్శిగా మడిగల సురేష్, ప్రచార కార్యదర్శులుగా చింతలపల్లి విక్రం, శంకరపు కోటేశ్వరరావు, ఉప్పాల వెంకటేశ్వర్లు, కోశాధికారిగా ముక్కెర లాలయ్య (పీఎం) కార్యవర్గ సభ్యులుగా పాశం యాకయ్య, కుదురుపాక సత్యం, మాటూరు కొండయ్య, కొప్పెర్ల నారాయణ, సోమారపు సత్యనారాయణ, నల్ల తీగల రమేష్, మాదారపు నాగేష్, పుణ్యం ప్రశాంత్, పుణ్యం కిరణ్, ముక్కెర రవి, గడ్డం చిరంజీవి, ముక్కెర నరేష్ గౌరవ సలహాదారులుగా పర్వతాల సమ్మయ్య, చింతలపల్లి వెంకటేశ్వర్లు, పర్వతాల లాలయ్య, ముక్కెర లాలయ్య (లడ్డు), ముక్కెర లాలయ్య (మాజీ పెద్దమనిషి), పర్వతాల బిక్షపతి, ముక్కెర బిక్షపతి, పర్వతాల రాంబాబు, ముక్కెర నాగభూషణంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు దయాకర్ మాట్లాడుతూ మండల కేంద్రంలోని వై జంక్షన్ వద్ద చాకలి ఐలమ్మ విగ్రహాన్ని సంవత్సరం క్రితం ఏర్పాటు చేయడం జరిగిందని, ఐలమ్మ జయంతి, వర్ధంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్మించడానికి తన వంతు బాధ్యతగా కార్యక్రమంను తూచా తప్పకుండా నిర్వహిస్తానని తెలిపారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ కు మెమొరండం ఇవ్వనున్నట్లు తెలిపారు. మండలంలోని రజకులు కమిటీ చేయు పనులకు అందరూ పార్టీలకు అతీతంగా హాజరై విజయవంతం చేయడానికి సహకరించాలని చాకలి ఐలమ్మ విగ్రహ నిర్వహణ కమిటీ అధ్యక్షుడు దయాకర్ ఈ సందర్భంగా కోరారు.

# జాతీయ నేత్రదాన పక్షోత్సవాల కరపత్రాలు ఆవిష్కరణ




**హన్మకొండ జిల్లా ప్రతినిధి నవభారత్ ఆగస్టు 25** నేత్ర అవయవ శరీర దానాలపై సదాశయ ఫౌండేషన్ చేస్తున్న కృషిని అభినందించిన హనుమకొండ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య, డిప్యూటీ వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మదన్ మోహన్.40 వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలను పురస్కరించుకుని, హనుమకొండ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎ అప్పయ్య, డిప్యూటీ వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మదన్ మోహన్,అశోక్ రెడ్డి, జిల్లా ఆరోగ్యశాఖ మాస్ మీడియా అధికారి పాల్గొని సదాశయ ఫౌండేషన్ ముద్రించిన కరపత్రాల ను, ఫ్లెక్సీలను ఆవిష్కరణ చేసినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సదాశయ ఫౌండేషన్ గత 17 సంవత్సరాలు గా అవయవ శరీర నేత్ర దానాల పై విశేష కృషి చేస్తుండడం అభినందనీయమన్నా రు.ఈ సందర్భంగా సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు టి శ్రవణ్ కుమార్, హన్మకొండ జిల్లా అధ్యక్షులు కె శంకర్ రావు మాట్లాడుతూ ఇప్పటికి 1530 మంది దాత ల నుండి కార్నియాలు సేకరించి 3060 మంది బాధితులకు చూపును ప్రసాదించినామని,152 మంది నుండి పార్థీవ దేహాలు సేకరించి వైద్య, విద్యా పరిశోధన కు తోడ్పడినామని, బ్రెయిన్ డెడ్ అయిన 90మంది నుండి అవయవాలు సేకరించి పలువురి కి పునర్జన్మను ప్రసాదించడం జరిగిందని, 1600 పై న అవగాహన సదస్సులు నిర్వహించ గా వేలాదిమంది అవయవ శరీర దానానికి ముందుకు వచ్చినారని తెలుపడం జరిగినది.సదాశయ ఫౌండేషన్ ముద్రించిన జీవప్రదాతలు సంచికను జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎ అప్పయ్య కి అందజేయడం జరిగినది.ఈ కార్యక్రమం లో పలువురు ఆరోగ్య శాఖ ఉద్యోగులు, పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వారిలో నలుగురికి జైలు శిక్ష.

**నవభారత్ సిద్దిపేట ఆగష్టు 25.**

సిద్దిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్ సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా 26 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా సోమవారం సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 26 మందికి 45,500 వేల రూపాయల జరిమాన, నలుగురికి జైలు శిక్ష విధించారు.

జైలు శిక్ష పడిన అతని వివరాలు.

1 సంపంగి శ్రీనివాస్ తండ్రి రాజయ్య నివాసం మిట్టపల్లి
5 రోజుల జైలు శిక్ష.

2 దేవరాయ యాదగిరి తండ్రి పోచయ్య నివాసం కట్కూర్ మండలం బచ్చన్నపేట
3 రోజుల జైలు శిక్ష.

3 ఇరుమాళ్ళ సురేష్ తండ్రి కనకయ్య వివాసం రేపాక మండలం ఇల్లంతకుంట
3 రోజుల జైలు శిక్ష

4 మహంకాళి నరేష్ తండ్రి గాలయ్య నివాసం తాడూర్ మండల్ చేర్యాల.
2 రోజుల జైలు శిక్ష.ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవద్ద ని, రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# విద్యార్థులకు బ్యాగుల పంపిణీ చేసిన అమిర్ అలీ ఫౌండేషన్





**నవభారత్ హాలియ ఆగస్టు 25** నల్గొండ జిల్లా హాలియా పట్టణంలోని ఉర్దూ మీడియం ప్రైమరీ పాఠశాల విద్యార్థులకు అమీర్అలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ గుండా కృష్ణమూర్తి ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను అభినందిం చారు. మైనారిటీ నాయకులు మజహర్ మొయి నోద్దిన్ మాట్లాడుతూ శ్రమ మన ఆయుధం సేవ మన లక్ష్యం అనే నినాదం తో పది మందిని కలుపుకవెళ్ళే యే మనస్తత్వం తో అమిర్ అలీ ఫౌండేషన్ ని స్థాపించి సేవా భావంతో రక్తదాన శిబిరాలు, అనారోగ్యం తో బాధపడుతున్న నిరుపేద కుటుం బాలకు చేయూత అందిం చడం అభినం దనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు, గడ్డం రమణయ్య, ఖాదిర్, బలరాం,గౌస్ బాబా,యూసుఫ్, కరిష్మా పాల్గొన్నారు.

# ప్రజావాణికి 35 ఫిర్యాదులు

## ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని. కలెక్టర్ జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య , అధికారులకు సూచించారు.



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవభారత్ ఆగస్టు 25.** కలెక్టరేట్ కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 35 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ , మాధురి ,నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి ,డి ఆర్ ఓ పద్మజ రాణి , లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సేవాలాల్ విద్యార్థి సేన నూతన మండల కమిటీ ఎన్నిక



**నవభారత్ కొత్తగూడెం ఆగస్టు 25** సోమవారం ఏనుకూరు మండలం ప్రభుత్వ జూనియర్ కళాశాల లోని సేవాలాల్ విద్యార్థి సేన సమావేశం జరిగింది అక్కడ విద్యార్థుల సమస్యలపై మాట్లాడి మండల కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సేవాలాల్ విద్యార్థి సేన స్టేట్ ఆర్గనైజర్ ఇస్లాం చందు నాయక్ ఆధ్వర్యంలో నూతన మండల కమిటీ ఏర్పాటు చేయటం సేవాలాల్ విద్యార్థి సేన ఏన్కూర్ మండల అధ్యక్షులు భూక్యా శివనాయక్ ఉప అధ్యక్షునిగా కేలోత్ రవీందర్ నాయక్ ప్రధాన కార్యదర్శిగా అజ్మీర ప్రేమ్ కుమార్ ఎన్నుకోవడం జరిగింది.తమకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తాం అని తెలపడం జరిగింది. ఈ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న స్కాలర్ షిప్లు 8 వేల కోట్లు రావాల్సి ఉంది అయినా కూడా స్కాలర్ షిప్లు ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బంది పెడుతు న్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తక్షణమే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ బిల్లులు అన్ని కూడా విడుదల చేయాలని, ప్రైవేటు కాలేజీలలో ఫీజు నియంత్రణ కో కమిటీ ఏర్పాటు చేయాలని సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర ఆర్గనైజర్ ఇస్లావత్ చందు నాయక్ భుత్వాన్ని డిమాండ్ చేశారు ఇంకా ప్రభుత్వం ఏర్పడిన విద్యాశాఖ మంత్రి పదవి కేటాయించలేదు సేవాలాల్ విద్యార్థి సేనగా డిమాండ్ చేశారు.

# మునిపల్లి మండలంలో క్రీడా పోటీలు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవభారత్ ఆగస్టు 25.** మునిపల్లి మండలంలో వచ్చే నెల 01వ తేదీ నుండి 03వ తేదీ వరకు మూడు రోజులపాటు మండల స్థాయి క్రీడలు నిర్వహించబడనున్నాయని మండల విద్యాధికారి తెలిపారు. క్రీడలకు సంబంధించి సన్నాహక సమావేశాన్ని మండలంలోనివ్యాయమ ఉపాధ్యాయుల తో మండల వనరుల కేంద్రంలో నిర్వహించారు.

క్రీడల షెడ్యూల్

01-09-2025 వాలీబాల్ అండర్ 14 - 17 బాలురు, బాలికలు
02-09-2025. కబడ్డీ అండర్ 14 - 17 బాలురు, బాలికలు
03-09-2025 ఖోఖో అండర్ 14 - 17 బాలురు, బాలికలు
U/14 వర్గం. 01/01/2012 తర్వాత పుట్టిన వారు అర్హులు
U/17 వర్గం . 01/01/2009 తర్వాత పుట్టిన వారు అర్హులు

ఈ పోటీలను టి జి ఆర్ ఎస్ హైస్కూల్, లింగంపల్లి లో నిర్వహించబడతాయని మండలంలోని అన్ని పాఠశాలల నుండి విద్యార్థులు పాల్గొనేలా చూడాలని కోరారు.

# నిజాంపేట్ సర్వేనెం. 93 ప్రభుత్వ పార్కు స్థలంలో సర్వే



**కుత్బుల్లాపూర్, నవభారత్, ఆగష్టు 25:** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిజాంపేట్ బృందావన్ కాలనీలోని సర్వేనెంబర్ 93 ప్రభుత్వ పార్కు స్థలంలో సోమవారం జిల్లా స్థాయి రెవెన్యూ సర్వేయర్(డీఐ) చారి సర్వే నిర్వహించారు. ఇందులో సుమారు 90 శాతం వరకు ప్రభుత్వ పార్కు స్థలం కలదని, మిగతా అతి కొద్దిమేర స్థలం మాత్రమే ప్రైవేటుదని ఆయన తేల్చినట్లు సమాచారం. త్వరలోనే సర్వేనెంబర్ 93 పార్కులో రెవెన్యూ అధికారులు హద్దులు ఏర్పాటు చేసి ఫెన్సింగ్ వేయనున్నట్లు తెలుస్తోంది. గతంలో ఈ పార్కు కబ్జా యత్నం నేపథ్యంలో ఆకుల సతీష్ బృందం ఫిర్యాదుతో పాటు పలు పత్రికల్లో కథనాలు ప్రచురితం కావడంతో రెవెన్యూ అధికారులు స్పందించి సర్వే చేపట్టడం జరిగింది.

విలేకరులు కావలెను.
నవభారత్ జాతీయ తెలుగు దినపత్రిక గత 15 సం॥ లుగా పాఠకుల ఆదరాభిమానాలు పొందుతూ అంచెలంచెలుగా ఎదిగి దినదినాభివృద్ధి చెందుతూ 16 సం॥లో అడుగు పెట్టి, ప్రతిరోజూ కొన్ని లక్షల మంది వీక్షిస్తున్న, నవభారత్ జాతీయ తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాల్లో అన్ని జిల్లా, నియోజకవర్గ, మండల కేంద్రాల్లో రిపోర్టర్‌గా పని చేయుటకు అనుభవజ్ఞులైన విలేకరులు కావలెను.
నవభారత్ జాతీయ తెలుగు దినపత్రిక
జి. వెంకటేశ్వర్లు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్
సెల్: 9849128915
# 1-1-508/1/A, Gandhi Nagar, Musheerabad Hyd-20

Printer, Publisher and Owned by THOOM NIKHIL Published from: H. No:1-1-650/7/A, Gandhinager, Musheerabad, Hyderabad-500029
Printed at SRI VARUN PRINTERS & PUBLICATIONS, H.No. 1-1-562/1, Gandhi Nagar ,Hyderabad-20,T.S,RNI NO: APTEL/2009/28704 Call: 9393725726,navabharathdaily@gmail.com

నవభారత్

మంగళవారం 26 ఆగష్టు 2025

# ప్రభుత్వ ఆస్తుల కబ్జాలకు.. అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్న నిజాంపేట్ కమిషనర్..?

**-ఎన్ని ఫిర్యాదులు చేసినా నోటీసులతో టైంపాస్ చేస్తున్న కమిషనర్, టీపీఎస్**

**-ప్రజావాణిలో ప్రజా సమస్యలపై కమిషనర్‌ను నిలదీసిన ఆకుల సతీష్**

**-చర్యలు తీసుకోకుంటే కమిషనర్‌పై కలెక్టర్‌కు, కోర్టులో ఫిర్యాదు చేస్తాం: ఆకుల సతీష్**

**కుత్బుల్లాపూర్, నవభారత్, ఆగష్టు 25:**
నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని రోడ్లు, పార్కులు, ప్రభుత్వ భూములు, చెరువుల నందు అక్రమ అనుమతులు, నిర్మాణాలపై ఎన్నోసార్లు ఫిర్యాదులు చేసినా కేవలం నోటీసులతోనే సరిపెడుతూ, కబ్జాకోరులకు, అక్రమ నిర్మాణదారులకు సహకరిస్తున్నారని మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులను సోమవారం జరిగిన ప్రజావానిలో ఆకుల సతీష్ నిలదీశారు. ప్రజా ఆస్తుల కబ్జాలపై చర్యలు తీసుకోకుంటే మున్సిపల్ కమిషనర్ పై కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తామని, అదేవిధంగా హైకోర్టులో కేసు వేస్తామని హెచ్చరించారు. సోమవారం ఒక ప్రకటన ద్వారా ఆకుల సతీష్ స్పందిస్తూ నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ కాలనీలో ప్రభుత్వ పార్కుల కబ్జాలు, అక్రమ నిర్మాణాలతో పాటు ఇతర సమస్యలపై కమిషనర్‌ను ఆకులసతీష్ నిలదీశారు. నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో దాదాపు పది ప్రాంతాలో రోడ్లు, పార్కులు, ప్రభుత్వ భూములు, చెరువుల నందు అక్రమ అనుమతులతో నిర్మాణాలు జరుగుతున్నాయని, ముఖ్యంగా బంధంకుంటలో విజన్ కన్స్ట్రక్షన్, శ్రీనివాస్ నగర్ కాలనీలో జానకి రామయ్య కన్స్ట్రక్షన్, సాయి లక్ష్మీ లేఔట్ లో పార్క్ నందు నిర్మాణం, రేణుక ఎల్లమ్మ కాలనీలో రోడ్ ఆక్రమించి రెండు నిర్మాణాలు, సర్వేనెంబర్ 141 యుఎల్‌సిలో నిర్మాణం, బ్లాక్ డైమండ్ కాలనీ పార్కులు, ఫ్రీడమ్ పార్క్ లో అక్రమ నిర్మాణాలు, సర్వే నెంబర్ 274లో విల్లాల నిర్మాణం, ఆకృతి కన్స్ట్రక్షన్ కి అనుకూలంగా రిపోర్టు ఇవ్వడం, నిర్మాణాలపై పలుమార్లు ఫిర్యాదు చేసినా నోటీసులతోనే సరిపెడుతూ, అక్రమ



నిర్మాణాలపై చర్యలు తీసుకోకుండా నిర్మాణాలు పూర్తి కావడానికి మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు సహకరిస్తున్నారని వారిని నిలదీయడం జరిగిందన్నారు. ఒకవేళ చర్యలు తీసుకోకుంటే నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్ పై కలెక్టర్‌కి ఫిర్యాదు చేయడమే కాకుండా, హైకోర్టులో కేసు వేస్తామని ఆకుల సతీష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, ఈశ్వర్ రెడ్డి, అరుణ్ రావు, కవితా రెడ్డి, తిలోక్, చంద్రశేఖర్, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## అనుముల ఎమ్మార్వోగా బాధ్యతలు స్వీకరించిన బనావత్ శాంతి లాల్ నాయక్



**నవభారత్ హాలియ ఆగస్టు 25**
నల్లగొండ జిల్లా,అనుముల మండల నూతన ఎమ్మార్వోగా బాధ్యతలు స్వీకరించిన బనావత్ శాంతి లాల్ నాయక్ కు టిఆర్జిఎస్ సంఘం ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా సోమవారం అనుముల ఎమ్మార్వో ఆఫీస్ లో ఎమ్మార్వో బనావత్ శాంతి లాల్ నాయక్ కి టి ఆర్ జి ఎస్ రాష్ట్ర ఉద్యోగస్తుల విభాగ అధ్యక్షులు రిటైర్డ్ ఎంఈఓ జటావత్ చంద్రుడు నాయక్, కార్యకర్తలు స్వీట్లు తినిపించి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ శాంతి లాల్ నాయక్ అనుభవజ్ఞుడైన అధికారి. ఆయన ఆధ్వర్యంలో అనుముల మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం అవుతాయి. ప్రజలకు చేరువగా ఉండి పారదర్శక పాలనను అందిస్తారని నమ్మకం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్జిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రమావత్ నరేష్ నాయక్, అనుముల ఏ ఎస్ ఓ రవి నాయక్, టిఆర్జిఎస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు సభావత్ శివ నాయక్, నియోజకవర్గ మహిళ ప్రధాన కార్యదర్శి లావుడియా కవిత బాయి, ఉద్యోగ నాయకురాలు విజయబాయి, ఈశ్వరి బాయ్ తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ సిబ్బంది ఆధునిక వ్యవస్తకు తగినట్లు పనిచేయాలి

**: జిల్లా సూపర్ ఇండింటెంట్ శేషారావు**



**(చింతూరు,నవభారత్,ఆగష్టు25)**
ఆధునిక వ్యవస్తకు అనుగుణంగా పోస్టల్ వ్యవస్థను దిన దిన అభివృద్ధి చేయటం జరుగుతుందని, సిబ్బంది అందుకు తగ్గట్లుగా విధిలు నిర్వాహించాలని, పోస్టల్ శాఖ జిల్లా సూపర్ ఇండింటెంట్ శేషారావు సిబ్బందికి పిలుపు నిచ్చారు. సోమవారం స్థానిక గ్రంథాలయం భవనంలో, పోస్టల్ ఇన్స్ స్పెక్టర్ ఎస్.అబ్దుల్ అధ్యక్షతన చింతూరు పోస్టల్ సబ్ డివిజన్ స్థాయి రికగ్నిషన్ అవార్డ్స్, స్పోర్ట్స్ మీట్ బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి రాజమండ్రి డివిజన్ సూపర్ ఇండింటెంట్ కె.శేషారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సిబ్బందిని ఉద్దేశించి, సూపర్ ఇండింటెంట్ శేషారావు మాట్లాడారు. కాలానికి అనుగుణంగా టెక్నాలజీలోను తీసిపోకుండా పోస్టల్ వ్యవస్థ నేడు కొత్త పుంతలు తొక్కుతున్నారు. అన్ని శాఖలకన్నా పోస్టల్ శాఖ పనితీరు వేరన్నారు. యావస్తలో ప్రతీ రోజు ప్రభుత్వ, ప్రవేటు అన్ని రంగాలతో సంబంధాలు కలిగి, సమన్వయంతో విధులు నిర్వర్తించేది ఒక్క పోస్టల్ వ్యవస్థ మాత్రమేని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సబ్ డివిజన్ పరిధిలో ఉద్యోగ విధుల్లో అత్యంత ప్రతిభ కనబర్చిన సిబ్బందిని ఆయన అభినందించారు. విధులను మరింత మెరుగు పర్చుకోవాలని ఆయన సూచించారు. సిబ్బంది పనితీరును పునః పరిశీలించారు. అనంతరం సబ్ డివిజన్ నుండి వేరే ప్రాంతాలకు బదిలి అయినవారిని, చింతూరు కు బదిలి పై వచ్చిన వారిని దుష్యాలువాలు కప్పి, ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తపట్నం బ్రాంచ్ పోస్టు మాస్టర్ సి.హెచ్.రామ్మోహన్ రావు, గన్నవరం బ్రాంచ్ పోస్టు మాస్టర్ సి.హెచ్.శ్రీనివాసరావు, శ్రీరామగిరి పోస్టు మాస్టర్ సౌమిత్రి.పురుషోత్తచార్యులు, కూటూరు బ్రాంచ్ పోస్టు మాస్టర్ వల్లాల.సత్యనారాయణ, గోగుబాక బ్రాంచ్ పోస్టు మాస్టర్ జి.రమణ, అభిచర్ల అసిస్టెంట్ బ్రాంచ్ పోస్టు మాస్టర్ అల్లి.శ్రీను, మెయిల్ ఒవర్ సిర్ జి.కృష్ణ, జి. కృష్ణార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

## యువకులు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**3వ టౌన్ సీఐ శివప్రసాద్**




**నవభారత్ కొత్తగూడెం ఆగస్టు 25**
యువకులు వ్యసనాలకు దూరంగా ఉండాలని పట్టణ 3వ టౌన్ సిఐ కె. శివప్రసాద్ అన్నారు. పట్టణంలో పవర్ హౌస్ జిమ్ నిర్వాహకులు,కోచ్ షమీఉద్దీన్ జిమ్ ప్రారంభించి 10వ సంవత్సరంలోకి అడుగిడుతున్న సంధర్భ ంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శివప్రసాద్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంధర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా సక్రమమైన మార్గంలో వెళ్తూ తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని,ప్రతీ రోజు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా దృఢంగా,ఆరోగ్యంగా ఉంటారన్నారు. మనం ఏదైతే లక్ష్యం నిర్దేశించుకుంటామో దాని ఫలితం కోసం మనమే కష్టపడాలని ప్రతీ కష్టానికి ఫలితం తప్పకుండా ఉంటుందన్నారు. ప్రతీ ఒక్కరూ ఒక లక్ష్యం పెట్టుకొని ఆ లక్ష్యం కోసం 365 రోజులు నిరంతరం సాధన చేయాలని, సాధన చేస్తే సాధ్యం కానిదంటూ ఏది ఉండదన్నారు. గతంతో పోల్చుకుంటే క్రీడాకారులకు అత్యాధునిక పరికరాలు అందుబాటులోకి వస్తున్నాయని తద్వారా క్రీడాకారులు ఎక్కువ సాధన చేసి రాష్ట్ర స్థాయిలో,జాతీయ స్థాయిలో జిల్లాకు పేరు వచ్చేలా కృషి చేయాలన్నారు. షమీఉద్దీన్ కోచ్ ఎన్నో ఏళ్ళుగా తన శిక్షణలో వందలాది మంది యువతీ,యువకులను రాష్ట్ర,జాతీయ బాడీ బిల్డింగ్,పవర్ లిఫ్టింగ్, వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారులుగా తీర్చిదిద్దడంలో ఎనలేని కృషి ఉందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్, వై. శివసుబ్రమణ్యం,న్యాయవాది గోపికృష్ణ,మాలోత్ రాజా,ధారా నగేశ్,ఎలక్ట్రికల్ ఏడి రవి,ధర్మేందర్,లారెన్స్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొగుటలో జరిగిన మండల స్థాయి ఎఫ్ ఎల్ ఎన్ టి ఎల్ ఎం మేల

**ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి**



**నవభారత్ తొగుట ఆగస్ట్ 25.**
తొగుటలో ఎమ్పిడివొ మాట్లాడుతూ మండలంలో ఉపాధ్యాయులందరూ ప్రతి స్కూల్ నుండి తెచ్చినటువంటి టిఎల్ఎం ను పరిశీలించారు. ఉపాధ్యాయులను అభినందించారు. పాఠశాలలో విద్యార్థులకు టి ఎల్ ఎమ్ ఉపయోగించి బోధన జరగడం వలన పిల్లలు ప్రత్యక్ష అనుభవం ద్వారా నేర్చుకుంటారని తెలిపారు. మండల విద్యాధికారి నరసయ్య మాట్లాడుతూ టి ఎల్ ఎమ్ మేళ లో ఉపాధ్యాయులు చక్కటి టి ఎల్ ఎమ్ తయారు చేశారన్నారు. ఇలాంటి టి ఎల్ ఎమ్ తరగతి గదిలో ఉపయోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఏ ఉపేందర్ , అంజిరెడ్డి, నయీమా కౌసర్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధు, అంజలి, మండలంలోని అన్ని ఉపాధ్యాయ సంఘాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రూ. 63 లక్షల గంజాయి పట్టివేత

**ముగ్గురిపై కేసు నమోదు. ఇద్దరి అరెస్ట్.**

**రెండు కార్లు స్వాధీనం. ఏవోబి నుంచి మహారాష్ట్రకు తరలి వెళ్తున్న గంజాయి.సంగారెడ్డి లో స్వాధీనం.**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవభారత్ ఆగస్టు 25.**
ఆంధ్ర ఒరిస్సా బార్డర్ నుంచి రెండు కార్లలో 122.85 కేజీల గంజాయిని తరలిస్తుండగా సంగారెడ్డి డిటిఎఫ్ టీం సోమవారం పట్టుకున్నారు. ఏవోబి నుంచి గంజాయి మహారాష్ట్రకు వెళుతుందనే సమాచారంతో సంగారెడ్డి కంది మండలం చేర్యాల గేటు వద్ద కాపు కాసి మహారాష్ట్రకు చెందిన వాహనాలను నిలిపి తనిఖీలు నిర్వహించారు. కార్లలో పైన చూస్తే.. ఏ రకమైనటువంటి గంజాయి కనిపించదు. కానీ కారు డిక్కీలోనూ కారు బాడీ కింద ప్రత్యేకమైనటు వంటి అరలు చేయించి గంజాయిని సరఫరా చేస్తున్న విషయాన్ని డిటిఎఫ్ సిఐ దుబ్బాక శంకర్, నజీర్ పాషా సిబ్బంది కలిసి చేదించారు. ఒక కారులో 69.5 కేజీలు, మరో కారులో 53.3 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అబ్దుల్ వహాబ్ సయ్యద్ మహారాష్ట్రకు చెందిన వ్యక్తి తో పాటు ఉమాకాంత్ సబర్ అనే ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు. చాంద్ మహమ్మద్ అనే వ్యక్తి పరారీలో ఉన్నట్లు ఎక్సైజ్ మెదక్ డిప్యూటీ కమిషనర్ జ్. హరి కిషన్ సంగారెడ్డిలోని ఎక్సైజ్ ఎక్సైజ్ సూపరిడెంట్ కార్యాలయంలో సోమవారం సాయంత్రం నిర్వహించిన మీడియా సమావేశంలో వెల్లడించారు. డిటిఎఫ్ టీం సభ్యులతో పాటు సంగారెడ్డి ఎక్సైజ్ సూపర్డెంట్ నవీన్ చంద్ర ఆధ్వర్యంలో ఈ ఆపరేషన్ కొనసాగింది. పెద్ద మొత్తంలో గంజాయిని పట్టుకున్నటువంటి సంగారెడ్డి డిటిఎఫ్ టీం ను ఎక్సైజ్ సిబ్బందిని ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ షాన్వాస్ ఖాసీం అభినందించారు.

## రైతులకు ఆంక్షలు,లేకుండా ఎరువులు సరఫరా చేయాలి

**ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన బిఆర్ఎస్ నాయకులు**




**నవభారత్ దమ్మపేట ఆగస్టు 25**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండల కేంద్రంలో జిల్లా బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు రైతులుయూరియ కొరతతో ఇబ్బందులు పడుతు న్నారని, త్వరగా యూరియ,ఎరువులు కొరత లెకండా చుడాలని కాంగ్రెస్ ప్రభుత్వన్ని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల వ్యవసాయశాఖ అధికారి కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించి,వ్యవసాయ శాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డికి వినతిపత్రం ఇవ్వటం జరిగింది. ఈ సందర్బంగా మండల నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్న యూరియా కొరత వల్ల రైతులు తమ పంటలకు ఎరువులు దొరక్క తీవ్ర ఆందోళనలో ఉన్నారని,రైతుల భవిష్యత్తు దెబ్బతింటున్నా,పంటలు ఎండిపోతున్నా,కాంగ్రెస్ ప్రభుత్వం తగుచర్యలు తీసుకోవడం లేదని యూరియా కొరతకు పూర్తి కారణం కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్ధ పాలనని, రైతుల పట్ల నిర్లక్ష్య వైఖరి తగదని, గత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ (బిఆర్ఎస్) ప్రభుత్వంలో రైతులకు సరైన సమయానికి ఎరువులు అందించి ఏలోటు రాకుండా చూసుకున్నారాని గుర్తు చేసారు.రైతు సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని, యూరియా సరఫరా నిరంతరాయంగా,పారదర్శకంగా, బ్లాక్ మార్కెట్ లేకుండా,ఎటువంటి ఆంక్షలు లేకుండా, రైతులకు యూరియ బస్తాల పరిమితి విధించకుండా రైతుకు నిజమైన ధరకు అందించాలని డిమాండ్ చేసారు. అలాగే యూరియ సరైన సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందించకపోవటం వలన నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ప్రత్యేక పరిహారం అందించాలని, భవిష్యత్తులో యూరియ కొరత రాకుండా ప్రత్యేక ప్రణాళికతో నిల్వలు వుండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దొడ్డా రమేష్, నియోజకవర్గ నాయకులు సోయం వీరభద్రం,పార్టీ రైతు సంఘం అధ్యక్షులు అంకత ఉమ మహేశ్వరావు,పార్టీ నాయకపోడు సంఘం నాయకులు రావుల శ్రీనివాసరావు, మండల ఉపాధ్యక్షులు గాజుబోయిన ఏసుబాబు, నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు యార్లగడ్డ శ్రీనివాసరావు, మండల (ఎస్ సి) సెల్ అధ్యక్షులు రావూరి వీరయ్య, మండల నాయకులు చీకటి రామయ్య,మోరంపూడి రత్నజీ, బేతిని నాగేశ్వరావు,చీపు వెంకటేశ్వరావు,అబ్దుల్ జిన్న, మాజీ ఎంపీటీసీ కాసిన శ్రీనివాసరావు,వల్లెపు నాగేశ్వరావు,పాకనాటి శ్రీనివాసరావు, మద్దెల పుల్లారావు,పాస్యం ప్రసాద్,లాలు,మాదాసు సుదర్శనరావు, గుత్తి శ్రీనివాసరావు, రూప రాంబాబు, దండి లక్ష్మీనారాయణ, మిచ్చేర నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకులతోనే పూజలు చేద్దాం - పర్యావరణాన్ని కాపాడుదాం

**సింగరేణీయులకు డైరెక్టర్ పా గౌతమ్ పొట్రు విజ్ఞప్తి**




నవభారత్ కొత్తగూడెం ఆగస్టు 25
వినాయక చవితి సందర్భంగా సింగరేణి కార్మికులు, అధికారులు మట్టి వినాయక ప్రతిమలతో పూజా కార్యక్రమాలు నిర్వహించాలని, తద్వారా తమ వంతుగా పర్యావరణకు దోహదపడాలని సింగరేణి డైరెక్టర్ పర్సనల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ వెల్ఫేర్ గౌతమ్ పొట్రు పిలుపునిచ్చారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో సోమవారం ఆయన మట్టి వినాయక ప్రతిమలను ఉద్యోగులకు, అధికారులకు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణహిత మైనింగ్ కు మారుపేరుగా నిలుస్తున్న సింగరేణి సంస్థ, పర్యావరణహితంగా వినాయక చవితి పండుగను తమ ఉద్యోగులు నిర్వహించుకోవాలన్న ఉద్దేశంతో గత కొన్ని సంవత్సరాలుగా మట్టి వినాయక ప్రతిమలను అందజేస్తుందని, కనుక ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు ఈ మట్టి ప్రతిమలతో వినాయక చవితిని ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారుచేసిన వినాయక ప్రతిమలు నిమజ్జనం అనంతరం చెరువుల్లో, జలాశయాలలో జల కాలుష్యానికి కారణం అవుతున్నాయని, దీనిని నివారించాలంటే మట్టి విగ్రహాలతో వినాయకుని పూజా కార్యక్రమాలు జరుపుకోవడం ఎంతో శ్రేయస్కరమని, తద్వారా మన పూర్వీకుల సాంప్రదాయాన్ని తిరిగి కొనసాగించిన వారమవుతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీఎం మార్కెటింగ్ శ్రీ టి.శ్రీనివాస్, సింగరేణి భవన్ ఉద్యోగులు పాల్గొన్నారు.